సూరయే ఆలిఇమ్రూన్, మదినీ, రుకూ-20, ఆయతే-200

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్

1. అలిఫ్-లామ్-మిమ్, 2, అల్లాహు-లా-ఇలాహ-ఇల్లా-హువల్-హయ్యుల్-ఖయ్యూమ్, 3. నజ్-జల-అలై-కల్-కితాబ-బిల్-హఖ్-ఖి-ముసద్దిఖల్-లిమా-బైన-య-దైహి-వ-అన్-జలత్-తౌ-రాత-వల్-ఇన్-జీల-మిన్-ఖబ్లు-హుదల్-లిన్నాసి-వ-అన్-జలల్-ఫుర్-ఖాన్. 4. ఇన్నల్ల-జీన-కఫరూ-బి-ఆయా-తిల్లాహి-లహుమ్-అజాబున్-షదీదున్-వల్లాహు-అజీ-జున్-జున్-తిఖామ్. 5. ఇన్నల్లాహ-లా-యఖ్ఫా-అలైహి-షైఉన్-ఫిల్-అర్జి-వలా-ఫిస్-సమాఇ-6. హువ-ల్లజీ-యుసవ్విరు-కుమ్-ఫిల్ అర్-హామి-కై ఫయషాఉ-లాఇలాహ-ఇల్లా-హువల్-తజీ-జుల్-హకీమ్. 7. హు-వల్లజీ-అన్‌జల-అలై-కల్-కితాబ-మిన్‌హు-ఆయా-తుమ్-ముహ్‌కమా-తున్-హున్న -ఉమ్ముల్ -కితాబి-వ-ఉఖరు-ముతషాబిహాత్. ఫ-అమ్మల్ల-జీన-ఫీ-ఖులూ-బిహిమ్-జైగున్-ఫ-యత్-తబి-ఊన-మా-తషాబహ-మిన్‌హుబ్-తిగాఅల్-ఫిత్‌నతి-వబ్-తిగాఅ-తావీలిహీ-వమా-య-త్తీ-లము-తావీలహూ ఇల్-లల్లాహు-వర్-రాసిఖూన-ఫిల్-ఇల్మి-యఖూ-లూన ఆమన్నా-బి-హీ-కుల్లుమ్-మిన్-ఇన్‌ది-రబ్బినా-వమా-యజ్-జక్కరు-ఇల్లా ఉలుల్-అల్బాబ్. 8. రబ్బనా-లాతుజిగ్-ఖులూ-బనా-బత్-ద-ఇజ్-హదైత-నా-వ-హబ్-లనా-మిల్-లదున్క-రహ్మా-తన్-ఇన్నక-అన్‌తల్-వహ్హాబ్.



సూరయే ఆలిఇమ్రూన్, మదినీ 200 వాక్యములు

అమితదయగలవాడును, ప్రేమించువాండును అగు అల్లా:పేరున!

1. అలిఫ్-లామ్-మీమ్ 2. అల్లాః దప్ప మఱొకఁడు పూజ్యుఁడు లేఁడు. అతఁడు నిత్యుఁడు సర్వమును కాపాడువాఁడు. 3. దేవుఁడు నీకు సత్యమైన గ్రంథ మొసంగెను. అది పూర్వ గ్రంథములను సత్యపఱచుచున్నది. దానికి ముందు ప్రజలకు సన్మార్గము చూపుటకు తౌరాతును ఇన్జీలును పంపెను. మఱియు పుర్ఖాను (సత్యాసత్యములను వేఱుపఱచునట్టి సూచనలు) పంపెను. 4. దేవుని సూచనలను తిరస్కరించిన వారికి నిశ్చయముగా కఠినమైన శిక్ష యున్నది. దేవుఁడు సర్వశక్తుఁడు, శిక్ష నొసంగువాఁడు. 5. భూమ్యాకాశములలో నున్నది, ఎద్దియు దేవునికి మఱుఁగు లేదు. 6. ఆతఁడు తాను ఇష్టపడునట్లు మిమ్ము గర్భములందు చిత్రించు చున్నాఁడు. ఆతఁడు తప్ప వేరే దేవుఁడు లేఁడు. ఆతఁడుసర్వశక్తుఁడు వివేచనాపరుఁడు. 7. ఆతఁడే (దేవుఁడే) నీకు గ్రంథ మొసంగినది. అందుకొన్ని ముహ్కమాత్ (స్పష్టమైన అర్థముగల) వాక్యములుగలవు. కొన్ని ముతషాబిహాత్ వాక్యములున్నవి. (స్పష్టముగా అర్థము కానివి). కావున ఎవరి హృదయములలో వంకరయున్నదో వారు దుర్మార్గము వ్యాపింపఁజేయుటకును వాని యర్థము తాము కోరినట్లు చేయుటకును స్పష్టార్థములు కాని వాని ననుసరించుచున్నారు. వాని సరియైన అర్థము దేవునికే తెలియును. మఱియు స్థిరమైన విద్యా జ్ఞానముగలవారు 'మేము దానిని నమ్మితిమి, సమస్తము మా ప్రభువు నుండియే వచ్చినది' అని పలుకుదురు. బుద్ధిమంతులే బోధలను గ్రహించువారు. 8. ఓ మా ప్రభూ! నీవు మాకు సన్మార్గము చూపిన పిదప మా హృదయములను తప్పుత్రోవలకు పోనియ్యకుము. నీ దయను మాపై నుంపుము. నీవే సర్వము నొసంగువాఁడవు.

9. రబ్బనా-ఇన్నక-జామి-ఉన్నాసి-లియౌ-మిల్-లారైబ-ఫీహి-ఇన్నల్లాహ-లా-యుఖ్-లిఫుల్-మీ-తేద్. 10. ఇన్నల్ల-జీన-కఫరూ-లన్-తుగ్-నియ-తేన్-హుమ్-అమ్వాలుహుమ్-వ-లా-ఔలా-దుహుమ్-మినల్లాహి-షైఅన్-వ-ఉలా-ఇక-హుమ్-వఖూ-దున్నార్. 11. కదాబి-ఆలి-ఫిర్-జౌన-వల్ల-జీన-మిన్-ఖబ్-లిహిమ్-కజ్-జబూ-బి-ఆయాతినా-ఫ-అఖ-జహు-ముల్లాహు-బిజునూ-బిహిమ్-వల్లాహు-షదీదుల్-ఇఖాబ్. 12. ఖుల్-లిల్ల-జీన-కఫరూ-నతుగ్-లబూన-వ-తుహ్-షరూన-ఇలా-జహన్నమ-వబీసల్-మిహాద్. 13. ఖద్ కాన-లకుమ్-ఆయతున్-ఫీ-ఫిఅతై-నిల్-తఖతా-ఫి-అ-తున్-తుఖా-తిలు-ఫీ-సబీ-లిల్లాహి-వ-ఉఖ్రా-కాఫి-రతున్-యరౌ-నహుమ్-మిస్-లైహిమ్-రాయల్-ఐని-వల్లాహు-యు-అయ్యిదు-బిన-స్రిహీ-మన్-యషాఉ-ఇన్న-ఫీ-జాలిక-ల-ఇబ్-రతల్-లి-ఉలిల్-అబ్ సార్. 14. జుయ్యి న-లిన్నాసి-హుబ్బుషహ-వాతి-మినన్-నిసాఇ-వల్-బనీన-వల్-ఖనా-తీరిల్-ముఖన్-తరతి-మినజ్-జహబి-వల్-ఫిజ్-జతి-వల్-ఖైలిల్-ముస-వ్వమతి-వల్-అన్-తమి-వల్-హర్-సి-జాలిక-మతా-ఉల్-హయా-తిద్-దున్యా-వల్లాహు-ఇన్దహూ-హుస్నుల్-మ-ఆబ్. 15. ఖుల్-అవు-నబ్బి-ఉకుమ్-బి-ఖైరిమ్-మిన్-జాలి-కుమ్-లిల్లజీ-నత్-తఖౌ-ఇన్ద-రబ్బిహిమ్-జన్నాతున్-తజ్రీ-మిన్-తహ్తి-హల్-అన్-హారు-ఖాలిదీన-ఫీ హా-వ-అజ్-వాజున్-ముతహ్హ-హరతున్- వరిజ్-వానుమ్-మినల్లాహి-వల్లాహు-బసీరుమ్-బిల్-ఇబాద్.


تلك الرسل ٣ ٥٢ ال عمرن ٣

رَبَّنَآ اِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ فِيْهِ ۭ اِنَّ اللّٰهَ لَا يُخْلِفُ
الْمِيْعَادَ ۝٩ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا لَنْ تُغْنِيَ عَنْهُمْ اَمْوَالُهُمْ وَلَآ ع ١ ٩
اَوْلَادُهُمْ مِّنَ اللّٰهِ شَيْـــًٔا ۭ وَاُولٰۗىِٕكَ هُمْ وَقُوْدُ النَّارِ ۝١٠ كَدَاْبِ
اٰلِ فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۭ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ فَاَخَذَهُمُ
اللّٰهُ بِذُنُوْبِهِمْ ۭ وَاللّٰهُ شَدِيْدُ الْعِقَابِ ۝١١ قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْا
سَتُغْلَبُوْنَ وَتُحْشَرُوْنَ اِلٰى جَهَنَّمَ ۭ وَبِئْسَ الْمِهَادُ ۝١٢ قَدْ كَانَ
لَكُمْ اٰيَةٌ فِيْ فِئَتَيْنِ الْتَقَتَا ۭ فِئَةٌ تُقَاتِلُ فِيْ سَبِيْلِ اللّٰهِ وَاُخْرٰى
كَافِرَةٌ يَّرَوْنَهُمْ مِّثْلَيْهِمْ رَاْيَ الْعَيْنِ ۭ وَاللّٰهُ يُؤَيِّدُ بِنَصْرِهٖ
مَنْ يَّشَاۗءُ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِي الْاَبْصَارِ ۝١٣ زُيِّنَ
لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ النِّسَاۗءِ وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ
الْمُقَنْطَرَةِ مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ الْمُسَوَّمَةِ وَالْاَنْعَامِ
وَالْحَرْثِ ۭ ذٰلِكَ مَتَاعُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَاللّٰهُ عِنْدَهٗ حُسْنُ
الْمَاٰبِ ۝١٤ قُلْ اَؤُنَبِّئُكُمْ بِخَيْرٍ مِّنْ ذٰلِكُمْ ۭ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ
رَبِّهِمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَاَزْوَاجٌ
مُّطَهَّرَةٌ وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ۭ وَاللّٰهُ بَصِيْرٌۢ بِالْعِبَادِ ۝١٥

منزل ١

9. ఓ మా ప్రభూ! నీవు సర్వజనులను ఒక దినము చేర్తువు. ఆ దినమును గూర్చి యెట్టి సందేహము లేదు. నిశ్చయముగా దేవుఁడు ఎప్పటికిని తానిచ్చిన మాటకు వ్యతిరేకము చేయఁడు అని పలుకుదురు. 10. నిశ్చయముగా, అవిశ్వాసులైన వారికి వారి ధనమును వారి సంతానమును దేవుని యొద్ద పనికిరావు. వారే నరకాగ్నికి వంట చెఱకులు.11. వారి విషయము ఫిరౌను జనులవలెను, వారికి ముందు గడచిన వారివలెనున్నది. వారు మా సూచనలను తిరస్కరించిరి. కావున దేవుఁడు వారి పాపములఁబట్టి వారిని పట్టెను. దేవుఁడు కఠినముగా శిక్ష విధించువాఁడు. 12. అవిశ్వాసులైన వారితో 'మీరు శీఘ్రముగానే లోఁబడుదురు. మీరు నరకమునకు పోవుదురు. అది చాల చెడ్డ నివాసము' అని ఓ ప్రవక్తా! చెప్పుము. 13. మార్కొనిన రెండు సైన్యములలో మీకు సూచనయున్నది. అందు ఒక సైన్యము దేవుని మార్గమందు యుద్ధము చేయుచుండెను. రెండవది అవిశ్వాసుల సైన్యము. ముసల్మానులు అవిశ్వాసులను తమకన్న రెండింతలుగా కన్నులారచూచుచుండిరి. దేవుఁడు తాను ఇష్టపడిన వారికి తన సహాయముచే బలము నిచ్చుచున్నాఁడు. ఇందు కన్నులు గలవారికి బోధయున్నది.14. స్త్రీలు కుమారులు, కూర్చిన వెండి బంగారు రాసులు, గుర్తులుగల మేలి గుఱ్ఱములు, పశువులు, పొలములు, మొదలగు మనోహరమైన వస్తువుల ప్రేమ, ప్రజలకు బాగుగఁగనఁబడును. ఇది ఇహలోక జీవన లాభము. మఱియు దేవుని యొద్ద నున్నది మంచినివాసము. 15. దానికంటె మేలైనది మీకుఁదెలుపుదునా! అని ఓ ప్రవక్తా! పలుకుము. భక్తిపరులకు తమ ప్రభువుదగ్గర స్వర్గవనములున్నవి. అందు కాలువలు ప్రవహించును. అందు వారు సదా యుందురు. మఱియు పవిత్ర స్త్రీలుగలరు. దేవుని ప్రీతి కలుగును. దేవుఁడు భక్తులను చూచుచున్నాఁడు.

16. అల్లజీన-యఖూ-లూన-రబ్బనా-ఇన్నన-ఆమన్నా-ఫగ్-ఫిర్-లనా-జునూ-బనా-వఖినా-తజా-బన్నార్.17. అస్ సాబిరీన-వస్సాది-ఖీన-వల్-ఖానితీన-వల్-మున్‌ఫిఖీన-వల్-ముస్-తగ్-ఫిరీన-బిల్-అస్-హార్. 18. షహి - దల్లాహు-అన్నహూ-లాఇలాహ-ఇల్లా-హువ-వల్-మలా-ఇకతు-వ-ఉలుల్-ఇల్మి-ఖాఇమమ్-బిల్-ఖిస్తి-లాఇలాహ-ఇల్లా-హువల్-అజీజుల్-హకీమ్. 19. ఇన్నద్-దీన-ఇన్‌దల్లా-హిల్-ఇస్లాము-వ-మఖ్-తల-ఫల్ లజీన-ఊతుల్-కితాబ-ఇల్లా-మిమ్-బత్-ది-మా-జా-అ-హుముల్-ఇల్కు-బగ్‌యమ్-బైనహుమ్-వ-మన్-యక్ - ఫుర్-బి-ఆయా-తిల్లా-హి-ఫ-ఇన్నల్లాహ-సరీఉల్-హిసాబ్. 20. ఫ-ఇన్-హాజ్జూక-ఫఖుల్-అస్-లమ్తు-వజ్-హియ-లిల్లాహి-వ-మనిత్-తబ-అని-వఖుల్-లిల్ల-జీన-ఊతుల్-కితాబ-వల్-ఉమ్మా-యీన-అ-అస్-లమ్తుమ్-ఫ-ఇన్-అస్‌లమూ-ఫ-ఖదిహ్-తదౌవఇన్-తవల్‌లౌ-ఫ-ఇన్నమా-తలైకల్-బలాగు-వల్లాహు-బసీరుమ్-బిల్-ఇబాద్. 21. ఇన్నల్ల-జీన-యక్-ఫు-రూన-బి-ఆ-యాతిల్లాహి-వ-యఖ్‌తులూ-నన్నబి-య్యీన-బిగైరి-హఖ్-ఖీన్-వ-యఖ్-తులూ-నల్లజీన-యామురూన-బిల్-ఖిస్తి-మినన్-నాసి-ఫ-బష్షిర్ హుమ్-బి-తజా-బిన్-అలీమ్. 22. ఉలా-ఇకల్ల-జీన-హబితత్-తత్-మాలు-హుమ్-ఫిద్ దున్యా-వల్-ఆఖిరతి-వమా-లహుమ్-మిన్ నాసిరీన్.



16. వారు 'ఓ మా ప్రభూ! మేము విశ్వసించితిమి. కావున మా పాపములను క్షమింపుము. నరకాగ్ని నుండి మమ్ము తప్పింపుము అని పలుకుదురు. 17. వారు సహనముగలవారు, సత్యవంతులు, విధేయులు, ఖర్చు (దానము) చేయు వారు, వేకువజామున తమ పాపముల క్షమాపణ వేఁడుకొనువారు. 18. దేవుఁడు తప్ప వేఱు పూజ్యుఁడు లేఁడు అనుటకు దేవుఁడును దేవదూతలును విద్వాంసులును సాక్షులు. అతఁడే న్యాయాధికారి. అతఁడు తప్ప వేఱు దేవుఁడు లేఁడు. అతఁడు సర్వశక్తుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 19. నిశ్చయముగా దేవునికి సమ్మతమైన మతము ఇస్లామ్, గ్రంథములుగల వారు తమజ్ఞానముగలిగిన పిదప తమలోని ద్వేషముచే విరోధులైరి. ఎవరు దేవుని సూచనలను తిరస్కరింతురో దేవుఁడు శీఘ్రముగా వారి కర్మల లెక్కచూచును. 20. మరల వారు నీతో వివాదము లాడినచో నేనును నా అనుచరులును దేవుని యాజ్ఞలను శిరసా వహించితిమని పలుకుము. గ్రంథముగలవారితో, ఏమి మీరు విధేయులైతిరా అని పలుకుము. వారు విధేయులైనచో సన్మార్గము పొందినవారైరి. తిరస్కరించి ముఖము త్రిప్పికొన్నచో ప్రచారము చేయటయే నీపని. దేవుఁడు మానవులను చూచుచునే యున్నాఁడు. 21. ఎవరు దేవుని యాజ్ఞలను తిరస్కరించుచు దేవుని ప్రవక్తలను అన్యాయముగా చంపుచు న్యాయముగ వర్తింపుఁడు అని ఆజ్ఞాపించునట్టి ప్రజలను చంపుచున్నారో వారికి దుఃఖకరమైన బాధ యున్నది అని వారికి సంతోషవార్త వినిపించుము. 22. అట్టివారి కర్మలు ఇహమునందును పరమునందును వృథఅయినవి. మఱియు వారికి సహాయుఁడు ఎవఁడును లేఁడు.

23. అలమ్-తర-ఇలల్ల-జీన-ఊతూ-నసీ-బమ్-మినల్-కితాబి-యుద్-ఔన-ఇలా-కితా-బిల్లాహి లి-యహ్కుమ-బైన-హుమ్-సుమ్మ-యత-వల్లా-ఫరీఖుమ్-మిన్-హుమ్-వహుమ్-ముత్-రిజూన్. 24. జా-లిక-బి-అన్న-హుమ్-ఖాలూ-లన్-తమస్స-నన్నారు-ఇల్లా-అయ్యా-మమ్-మత్-దూదాతిన్-వగర్రహుమ్-ఫీ-దీనిహిమ్-మా-కానూ-యఫ్-తరూన్. 25. ఫకైఫ-ఇజా-జమత్ నాహుమ్-లియౌ-మిల్-లా-రైబ-ఫీహి-వ-వుఫ్-ఫియత్-కుల్లు-నఫ్-సిమ్-మా-కస-బత్-వహుమ్-లాయుజ్-లమూన్. 26. ఖుల్లా-హుమ్మ-మాలికల్-ముల్కి-తూతిల్-ముల్క-మన్-తషాఉ-వతన్జిఉల్-ముల్కమిమ్మన్-తషాఉ-వతు-ఇజ్జు-మన్-తషాఉ-వతు-జిల్లు-మన్-తషాఉ-బియది-కల్-ఖైర్. ఇన్నక-తలా-కుల్లిషైఇన్-ఖదీర్-. 27. తూలి-జుల్-లైలఫిన్ నహారి-వ-తూలిజున్-నహార-ఫిల్-లైలి-వతుఖ్-రిజుల్-హయ్యి -మినల్ - మయ్యితి-వ- తుఖ్-రిజుల్-మయ్యిత-మినల్-హయ్యి-వ-తర్జుఖు-మన్ - తషా-ఉ-బిగైరి-హిసాబ్. 28. లాయత్-తఖి-జిల్-ముమి-నూనల్ - కాఫి-రీన-ఔలియాఅ-మిన్-దూనిల్-ముమి-నీన-వమన్-యఫ్-తల్-జాలిక-ఫలైస-మినల్లాహి-ఫీషైఇన్-ఇల్లా-అన్-తత్తఖూ-మిన్హుమ్-తుఖా-తన్-వయు-హజ్జిరు-కుముల్లాహు - నఫ్-సహు-వ-ఇలల్లా-హిల్-మసీర్. 29. ఖుల్-ఇన్-తుఖ్ఫూ-మా-ఫీ-సుదూ-రికుమ్-ఔ-తుబ్-దూహు-యత్-లమ్-హుల్లాహు-వయత్లము-మాఫిస్-సమా-వాతి వమా ఫిల్-అర్జి-వల్లాహు-తలా-కుల్లి షైఇన్-ఖదీర్.



23. గ్రంథముల నుండి కొంతభాగము లభించినవారిని, దేవుని గ్రంథము వైపునకు రండు. అది తీర్పుచేయును అని పిలువఁగా వారిలో కొందఱు తిరస్కరించుచు ముఖము త్రిప్పికొని పోవుటను నీవు చూడలేదా! 24. వారట్లు చేయుటకు కారణ మేమనఁగా వారు 'కొన్నిదినములు మాత్రమే మమ్ము నరకాగ్ని తాఁకును' అని చెప్పుదురు. తాము కల్పించిన విషయములను బట్టి వారు తమ మతమందు మోసపోయియున్నారు. 25. కావున నిస్సందేహముగ వచ్చునట్టి దినమునందు మేము, వారిని చేర్చినపుడు వారిగతి యేమగునో! ప్రతియాత్మయు తానుచేసి నీ కర్మల ఫలితము పూర్తిగా పొందును మఱియు ఎట్టి అన్యాయమును వారిపై జరుగనేరదు. 26. రాజ్యమునకు అధిపతివగు దేవా! నీవు ఇష్టపడినవారికి రాజ్యమొసంగుదువు, నీవు కోరిన వారిని రాజ్యము నుండి తొలిఁగింతువు. నీవు ఇష్టపడినవారికి గౌరవ మొసంగుదువు. నీవు కోరినవారిని అవమానింతువు. నీ చేతిలోనే మేలున్నది. నిశ్చయముగా నీవు సర్వశక్తుఁడవు. 27. నీవు రాత్రిని పగటిలోనికి ప్రవేశింపఁజేయుచున్నావు. పగటిని రాత్రిలోనికి ప్రవేశింపఁ జేయుచున్నావు. నీవు జీవులను నిర్జీవులనుండి పుట్టించుచున్నావు. నిర్జీవులను జీవుల నుండి పుట్టించుచున్నావు. నీవు కోరినవారికి లెక్క లేకుండ సంపదలు అనుగ్రహింతువు అని పలుకుము. 28. ముసల్మానులు ముసల్మానులనువీడి అవిశ్వాసు (కాఫిరు)లతో సఖ్యము చేయురాదు. ఎవరట్లు చేయుదురో వారికి దేవునితో ఎట్టి సంబంధ ముండనేరదు. కాని ఆవిశ్వాసుల నుండి నష్టము కలుగకుండుటకై సఖ్యము చేయవచ్చును. దేవుఁడు తన్నుఁగూర్చి భయపెట్టుచున్నాఁడు. దేవుని యొద్దకే తిరిగిపోవసియున్నది. 29. మీరు మీ హృదయములలో నున్నది దాఁచినను, లేక వెలిపుచ్చినను అది దేవునికిఁ దెలియును, ఆతఁడు ఆకాశములలోను భూమిలో నున్న సమస్తము నెఱుంగును. దేవుఁడు సర్వశక్తుడు.

30. యౌమ-తజిదు-కుల్లు-నఫ్-సిమ్-మా-అమిలత్-మిన్-ఖైరిమ్-ముహ్-జరన్-వమా-అమిలత్-మిన్-సూఇన్-తవద్దు-లౌ-అన్న-బైనహా-వబై-నహూ-అమదమ్-బఈదన్-వయుహజ్-జిరు-కుముల్లాహు-నఫ్-నహూ-వల్లాహు-రవూ-ఫుమ్-బిల్-ఇబాద్. 31. ఖుల్-ఇన్-కున్తుమ్-తుహిబ్బూ-నల్లాహ-ఫత్-తబి-ఊనీ-యుహ్-బిబ్-కుముల్లాహు-వ-యగ్-ఫిర్-లకుమ్-జునూ-బకుమ్-వల్లాహు-గఫూరుర్-రహీమ్. 32. ఖుల్-అతీ-ఉల్లాహ-వర్-రసూల-ఫ-ఇన్-తవల్-లౌ-ఫఇన్నల్లాహ-లా-యు-హిబ్-బుల్-కాఫి-రీన్. 33. ఇన్న-ల్లా-హస్-తఫా-ఆదమ-వ-నూహన్-వ-ఆల-ఇబ్రాహీమ-వ-ఆల-ఇమ్రాన-అలల్-తల-మీన్. 34. జుర్రీ-యతమ్, బత్-జుహా-మిమ్-బత్-జిన్-వల్లాహు-సమీ-ఉన్-అలీమ్. 35. ఇజ్-ఖాల-తిమ్-ర-అతు-ఇమ్రాన-రబ్బి-ఇన్నీ-నజర్తు-లక-మాఫీ-బత్నీ-ముహర్-రన్-ఫ-తఖ్-బ్బల్-మిన్నీ-ఇన్నక-అన్తస్-సమీ-ఉల్-అలీమ్. 36. ఫ-లమ్మా-వజ-అత్-హా-ఖాలత్-రబ్బి-ఇన్నీ-వజత్-తుహా-ఉన్సా-వల్లాహు-అత్-లము-బి-మా-వజ-అత్-వలై-సజ్-జకరు-కల్-ఉన్సా వ-ఇన్నీ-సమ్మైతుహా-మర్-యమ-వ-ఇన్నీ ఉ-ఈజుహా-బిక-వజ్జుర్రీ-యతహా-మినష్-షైతానిర్-రజీమ్. 37. ఫత-ఖబ్బలహా-రబ్బుహా-బిఖ-బూలిన్-హసన-నిన్-వ-అమ్-బతహా-నబాతన్-హసనన్-వ-కఫ్-ఫలహా-జకరియ్యా, కుల్లమా-దఖల-అలైహా-జక-రియ్యల్-మిహ్-రాబ-వజద-ఇన్దహా-రిజ్ఖన్-ఖాల-యామర్-యము-అన్నా-లకి-హాజా-ఖాలత్-హువ-మిన్ఇన్-దిల్లాహి-ఇన్నల్లాహ-యర్-జుఖు-మన్యషాఉ-బిగైరి-హిసాబ్.



30. ఆ దినమున ప్రతి మానవుఁడును తాను చేసిన పుణ్యమును పాపమును తనయెదుట చూచును. పాపము చేసిన దాని విషయము, పాపమునకు తనకును చాల దూరమగుఁగాక అనికోరును, మఱియు దేవుఁడుతన్నుఁగూర్చి మిమ్ము భయపెట్టుచున్నాఁడు. దేవుఁడు భక్తులయెడ చాల దయగలవాఁడు. 31. మీరు దేవుని ప్రేమించుచున్నచో నన్ను అనుసరింపుఁడు. దేవుఁడు మిమ్ము ప్రేమించును. మఱియు మీ పాపములను క్షమించును. దేవుఁడు క్షమించువాఁడు దయగలవాఁడు అని చెప్పుము. 32. మీరు దేవునికిని ప్రవక్తకును విధేయులుకండు అనిపలుకుము. ఆ పిదప వారు తిరస్కరించినచో దేవుఁడు తిరస్కరించువారిని ప్రేమింపఁడు. 33. నిశ్చయముగా దేవుఁడు ఆదమును, నూహును, ఇబ్రాహీము సంతతిని, ఇమ్రాను సంతతిని, సర్వలోకములకు పై నెన్నుకొనెను. 34. వారొక రొకరి సంతానముగా నున్నారు. దేవుఁడు సర్వమును వినుచు నెఱుంగుచున్నాఁడు. 35. ఇమ్రాను భార్య, 'ఓ నా ప్రభువా! నేను నా గర్భమందున్న దానిని నీ సేవకొఱకు స్వేచ్ఛగా నుండుటకు మ్రొక్కుకుంటిని. కావున నా మ్రొక్కుబడిని అంగీకరింపుము. నిశ్చయముగా నీవే వినువాఁడవు సర్వజ్ఞుఁడవు' అని చెప్పెను. 36. ఆ పిదప ఆమె బిడ్డను ప్రసవించినపుడు ' ఓ దేవా! ఆఁడుబిడ్డను ప్రసవించితినే' అనెను. దేవుఁడు ఆమె ప్రసవించిన విషయము బాగుగ నెఱుంగును. ఆ ఆఁడుబిడ్డవలె మగబిడ్డ కానేరఁడు అని దేవుఁడు సెలవిచ్చెను. మఱియు ఆమె 'నేను ఆ బిడ్డకు మర్యమ్ అని నామకరణ మొనర్చితిని. ఆమెను ఆమె సంతానమును దుష్టుఁడైన సైతాను నుండి రక్షించుటకై నీకు అప్పగించుచున్నాను' అని చెప్పెను. 37. ఆ పిదప దేవుఁడు మర్యమును ప్రీతితో అంగీకరించి, ఆమెను వృద్ధి నొందించెను. ఆమెకు జక్రియాను పోషణకర్తగానియమించెను. జక్రియా ఆమె యుండుచోటునకు పోవునపుడెల్ల ఆమె యొద్ద ఆహారము చూచుచుండును. ఆయన "ఓ మర్యమా ఇది నీకెక్కడనుండి వచ్చె"నని అడుగఁగా ఆమె అది దేవునియొద్ద నుండి అని చెప్పెను. దేవుఁడు తాను కోరినవారికి లెక్క లేకుండఁగ నొసంగును.

38. హునా-లిక-దత-జేక-రియ్యా-రబ్బహూ-ఖేల-రబ్బి-హబ్‌లీ-మిల్-లదున్‌క-జుర్రీ-యతన్-తయ్యి-బతన్-ఇన్నక-సమీ-డేద్-దు-ఆఇ. 39. ఫనా-దత్ హుల్-మలా-ఇకతు-వహువ-ఖే-ఇ-మున్-యుస్తల్లీ-ఫిల్-మిహ్‌రాబి-అన్నల్లాహ-యుబష్-షిరుక-బి-యహ్‌యా-ముసద్దిఖమ్-బి-కలి-మతిమ్-మినల్లాహి-వసయ్యిదన్-వహ-సూరన్-వ-నబీయమ్-మినస్-సాలిహీన్. 40. ఖేల-రబ్బి-అన్నా-యకూను-లీ-గులామున్-వఖద్-బలగ-నియల్-కిబరు-వమ్-ర-అతీ-తఖిరున్-ఖేల-కజే-లికల్లాహు-యఫ్-అలు-మా-యషాఉ. 41. ఖేల-రబ్బిజ్-అల్-లీ-ఆయతన్-ఖేల-ఆయ-తుక-అల్లా-తు-కల్లి-మన్నాస-సలా-సత-అయ్యా-మిన్-ఇల్లా-రమ్-జా-వజ్-కుర్-రబ్బక-కసీ-రన్-వ-సబ్బిహ్-బిల్-అషియ్యి-వల్-ఇబ్-కార్. 42. వఇజ్-ఖేలతిల్-మలా-ఇకతు-యామర్-యము-ఇన్నల్లా-హస్తఫాకి-వతహ్-హరకి-వస్తఫాకి-అలా-నిసాఇల్-అలమీన్. 43. యామర్-యముఖ్-నుతీ-లిరబ్బికి-వస్-జుదీ-వర్-కఈ-మఅర్-రాకిఈన్. 44. జాలిక-మిన్-అమ్-బాఇల్-గైబి-నూహీహి-ఇలైక-వ-మాకున్త-లదైహిమ్-ఇజ్ యుల్-ఖూన-అఖ్‌లామ-హుమ్-అ-య్యుహుమ్-యక్-ఫులు-మర్-యమ వమా-కున్త-లదై-హిమ్-ఇజ్-యఖ్-తసిమూన్. 45. ఇజ్-ఖేల-తిల్-మలా-ఇకతు-యా-మర్యము-ఇన్నల్లాహ-యుబష్-షి-రుకి-బికలి-మతిమ్-మిన్-హున్-ముహుల్-మసీహు-ఈసబ్ను-మర్-యమ-వజీహన్-ఫిద్-దున్యా-వల్-ఆఖిరతి-వ-మినల్-ముఖ్-రబీన్.



38. అచ్చటనే జక్రియా తన ప్రభువును ప్రార్థించెను. ఓ నా ప్రభువా! నీ యొద్దనుండి నాకు పవిత్రమైన సంతాన మొసంగుము. నీవే ప్రార్థన వినువాఁడవు అని పలికెను. 39. అతఁడు గదిలో నిలిచి ప్రార్థించుచుండినపుడు దేవదూతలు 'దేవుఁడు నీకు యహ్‌యా అను కొడుకుపుట్టునను సువార్త వినిపించుచున్నాఁడు. ఆతఁడు దేవుని వాక్కును స్థిరపఱచును. అధికారి అగును. ఇంద్రియ నిగ్రహుఁడై సత్ప్రవర్తకులలో చేరిన ప్రవక్త అగును' అని పలికిరి. 40. జక్రియా "ఓ నా ప్రభువా! నా కెట్లు కొడుకుగలుగును. నాకు ముసలి తనము వచ్చినది. నా భార్య గొడ్డురాలు అని పలుకఁగా 'ఇటులే తాను కోరునది చేయును' అని దేవుఁడు చెప్పెను. 41. జక్రియా "ఓ దేవా! నా కొఱకు ఏదైనా గురుతునిమ్ము' అని పలికెను. దేవుఁడు 'నీకు గుర్తు నీవు మూఁడు దినములు సైగలు చేయుటతప్ప ప్రజలతో మాటలాడలేవు. నీవు ఎక్కువగా నీ ప్రభువును స్మరింపుము. రాత్రియు ఉదయకాలమును దేవుని పవిత్రతను కొనియాడుము." అని పలికెను. 42. దేవదూతలు "ఓ మర్యమా! దేవుడు నిన్ను ఎన్నుకొనెను. నిన్ను పరిశుద్ధురాలినిగాఁజేసెను. లోకములోనున్న స్త్రీల పైకి నిన్ను ఎన్నుకొనెను. 43. ఓ మర్యమా! నీవు దేవునిని భయభక్తులతో ప్రార్థింపుము. సజ్దాచేయుము. రుకూ చేయు వారితో కలిసి రుకూచేయుము అని చెప్పిరి. 44. అవి అగోచర విషయములలోని వార్తలు. వానిని నీకుఁ దెలుపుచున్నాము. మర్యమును పోషించు వారెవరు అని వారు కలములు వేయునపుడు నీవు వారియొద్ద లేకుంటివి. 45. దేవదూతలు ఓ మర్యము! దేవుఁడు నీకు తనవాక్కును గూర్చి సువార్త వినిపించుచున్నాఁడు. దాని ననుసరించి గలుగు వానిపేరు మర్యము కుమారుఁడగు మసీహ్. ఆతఁడు ఇహమునందును పరమునందును గౌరవముగల యాతఁడు. దేవుని ప్రియులైన భక్తులలో చేరినయాతఁడు.

46. వయు-కల్లి-మున్నాస-ఫిల్-మహ్ది-వకహ్-లన్-వ-మినస్-సాలి-హీన్. 47. ఖాలత్-రబ్బి-అన్నా-యకూను-లీ-వలదున్-వలమ్-యమ్-సస్సనీ-బషరున్-ఖాల-కజాలి-కిల్లాహు-యఖ్-లుఖు-మాయషాఉ-ఇజా-ఖజా-అమ్రన్-ఫ-ఇన్నమా-యఖూలు-లహూ కున్-ఫయకూన్. 48. వయు-తల్లి-ముహల్-కితాబ-వల్-హిక్మత-వత్ తౌరాత-వల్-ఇన్జీల్. 49. వర-సూలన్ - ఇలా-బనీ-ఇస్రాయీల-అన్నీ-ఖద్-జీ తుకుమ్-బి-ఆయతిమ్-మిర్-రబ్బికుమ్-అన్నీ-అఖ్-లెఖు-లకుమ్-మినత్-తీని-క-హైఅతిత్-తైరి-ఫఅన్-ఫుఖు-ఫీహి-ఫ-యకూను-తైరమ్-బి-ఇజ్-నిల్లాహి-వ-ఉబ్రి-ఉల్-అక్మహ-వల్-అబ్-రస-వడీహ్-ఇల్-మౌతా-బిఇజ్-నిల్లాహి-వ-ఉ-నబ్బి-ఉకుమ్-బిమా-తాకు-లూన-వమా-తద్-దఖి-రూన-ఫీ-బుయూ-తికుమ్. ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయ తల్-లకుమ్-ఇన్-కున్తుమ్ మూమినీన్. 50. వ-ము-సద్ది-ఖల్-లిమా-బైన-యదయ్యా-మినత్-తౌరాతి-వలి-ఉహిల్ల-లకుమ్-బత్-జల్లజీ-హుర్రిమ-తలైకుమ్-వ-జీతు-కుమ్-బి-ఆయతిమ్-మిర్-రబ్బికుమ్-ఫత్తఖుల్లాహ-వ-అతీ-ఊని. 51. ఇన్నల్లాహ-రబ్బీ-వరబ్బుకుమ్-ఫత్-బుదూహు-హాజా-సిరా-తుమ్-ముస్తఖీమ్. 52. ఫలమ్మా-అహస్స-ఈసా-మిన్-హుముల్-కుఫ్ర-ఖాల-మన్-అన్-సారీ-ఇలల్లాహి-ఖాలల్-హవా-రియ్యూన-నహ్ను-అన్-సారుల్లాహి-ఆమన్నా-బిల్లాహి-వష్-హద్-బిఅన్నా-ముస్లిమూన్. 53. రబ్బనా-ఆమన్నా-బిమా-అన్-జల్‌త వత్-తబత్-నర్-రసూల-ఫక్-తుబ్నా-మ-అష్‌షాహి-దీన్.



46. ఆతఁడు ఉయ్యలలోనున్నపుడును ప్రజలతో మాటలాడును. ఆతఁడు సత్ప్రవర్తకులలో నొకఁడైయుండును. అని చెప్పినపుడు. 47. 'ఓ నా ప్రభువా! నాకెట్లు పుత్రుఁడు గలుగును. ఏ పురుషుఁడును నన్ను తాఁకలేదే' అని మర్యము పలికెను. ఇటులే దేవుఁడు తానుకోరునది పుట్టించును. ఒక పనికోరి దానిని అగుమని చెప్పినతోడనే అది అగును అని పలికెను. 48. దేవుఁడు ఆతనికి గ్రంథము తత్త్వజ్ఞానము తౌరాతు ఇన్జీలు నేర్పును. 49. మఱియు ఆతనిని ఇస్రాయీలియులకొఱకు ప్రవక్తగా నియమించును. ఈసా 'మీయొద్దకు నేను మీ ప్రభువు నుండి సూచనలు తెచ్చితిని. నేను మట్టితో పక్షుల రూపముచేసి అందు ఊఁదినచో అవి దేవుని యాజ్ఞవలన పక్షులగును. నేను దేవుని సెలవుచే పుట్టుగ్రుడ్డిని కుష్టురోగులను బాగుచేయుదును. మఱియు మృతులను బ్రతికింతును. మీ యిండ్లలో మీరు తినునదియు కూర్చి పెట్టునదియు మీకుఁదెలుపుదును. నిశ్చయముగా నిందు మీకు నమ్మకమున్నచో సూచనయున్నది. 50. నాకు పూర్వము వచ్చిన గ్రంథమగు తౌరాతును సత్యపఱచుచున్నాను. మీకు నిషేధింపఁబడిన కొన్ని వస్తువులను హలాల్ (ధర్మములైనవి)గా చేయుటకు వచ్చితిని. మీయొద్దకు దేవుని సూచనలు దీసికొనివచ్చితిని. కావున మీరు దేవునికి భయపడుఁడు. నాకు విధేయులుకండు. 51. నిశ్చయముగా దేవుఁడు నా ప్రభువు, మీ ప్రభువు. కావున ఆతనినే ప్రార్థింపుఁడు. ఇదియే స్థిరమైన సన్మార్గము" అనిపలికెను. 52. ఆ పిదప ఈసా, ఇస్రాయీలియుల తిరస్కారమును తెలిసికొని దేవుని మార్గమందు నాకు తోడుపడు వారెవరు? 'అని పలుకఁగా హవారీలు (శిష్యులు) మేము దేవునికి తోడు పడువారము. దేవుని నమ్మితిమి. మేము విధేయులమైతిమని '(ఓఈసా)నీవు. మాకు సాక్షిగనుండుము. 53. ఓమా ప్రభువా! నీవుపంపిన దానిని విశ్వసించితిమి. ప్రవక్తకు విధేయులైతిమి. కావున విశ్వసించిన సాక్షులలో మమ్ము వ్రాసికొనుము' అని పలికిరి.

54.వ-మకరూ-వ-మకరల్లాహు-వల్లాహు-ఖైరుల్ -మాకిరీన్. 55. ఇజ్-ఖాలల్లాహు-యా-ఈసా-ఇన్నీ-ముతవఫ్ఫీక-వరాఫి-ఉక-ఇలయ్య-వ-ముతహ్హిరుక-మినల్ల-జీన-కఫరూ-వజా-ఇలుల్ల-జీనత్-తబ-ఊక-ఫౌఖల్ల-జీన-కఫరూ-ఇలా-యౌమిల్-ఖీయా-మతి-సుమ్మ-ఇలయ్య-మర్-జిఉ-కుమ్-ఫతహ్-కుము-బైనకుమ్-ఫీమా-కున్తుమ్-ఫీహి-తఖ్-త-లిఫూన్. 56. ఫ-అమ్మల్-లజీన-కఫరూ-ఫ-ఉ-తిజ్-జీబు-హుమ్-తిజాబన్-షదీదన్-ఫిద్-దున్యా-వల్-ఆఖిరతి-వమా-లహుమ్-మిన్-నాసిరీన్. 57. వ-అమ్మల్లజీన-ఆమనూ-వ-తిమి-లుస్-సాలిహాతి-ఫయువఫ్-ఫీహిమ్-ఉజూ-రహుమ్-వల్లాహు-లా-యుహిబ్బుజ్-జాలిమీన్. 58. జాలిక-నత్లూహు అలైక-మినల్-ఆయాతి-వజ్జిక్-రిల్-హకీమ్. 59. ఇన్న-మసల-ఈసా-ఇన్దల్లాహి-కమసలి-ఆదమ-ఖల-ఖహు-మిన్-తురాబిన్-సుమ్మ-ఖాల-లహూ-కున్-ఫయ-కూన్. 60. అల్-హఖ్ఖు-మిర్-రబ్బిక-ఫలా-తకుమ్-మినల్-ముమ్-తరీన్. 61. ఫమన్-హాజ్జక-ఫీహి-మిమ్-బఅ్ది-మాజా-అక-మినల్-ఇల్మి-ఫఖుల్ త-తాలౌ-నద్-ఉ-అబ్నా-అనా-వ-అబ్నా-అకుమ్-వనిసా-అనా-వనిసా-అకుమ్-వ-అన్-ఫుసనా-వ-అన్ ఫుస-కుమ్-సుమ్మ-నబ్-తహిల్-ఫనజ్-తల్-ల-అ్-న-తల్లాహి-తలల్-కాజిబీన్. 62. ఇన్న-హాజా-లహు-వల్-ఖససుల్-హఖ్-ఖు-వమా-మిన్ ఇలాహిన్-ఇల్-లల్లాహు-వ-ఇన్నల్లాహ-లహువల్-తజీజుల్-హకీమ్.



54. అవిశ్వాసులు కుట్రలు పన్నిరి. దేవుఁడు ఉపాయము చేసెను. దేవుఁడు ఉపాయశాలులలో మేటి. 55. దేవుఁడు "ఓ ఈసా! నేను నిన్ను దీసికొందును. నా యొద్దకు నిన్ను ఎత్తుకొందును. అవిశ్వాసులనుండి నిన్ను తప్పింతును. నిన్ను అనుసరించినవారిని పునరుత్థాన దినమువఱకు అవిశ్వాసులకుపైఁగానున్నట్లు చేయుదును. పిదప మీరందఱు నాయొద్దకు మరలిరావలసి యున్నది. మీరు కలహించుచున్న విషయమును గూర్చి తీర్పు చేయుదును. 56. అవిశ్వాసులైన వారిని ఇహమునందును పరమునందును కఠినముగా శిక్షింతును. వారికి నెవరును సహాయులు లేరు. 57. విశ్వసించి సత్కార్యములు చేసినవారికి వారి ఫలితము పూర్తిగా దేవుఁడొసంగును. దేవుఁడు దుర్మార్గులను ప్రేమింపఁడు అనిపలికెను. 58. ఓ ముహమ్మదు! మేము నీకు వినిపించు ఈ విషయము సూచనలు గలదియు, స్థిరమైన బోధ గలదియు (అగును). 59. నిశ్చయముగా ఈసా విషయము ఆదమువలెనున్నది. దేవుఁడు ఆదమును నుట్టితోఁజేసిన పిదప ఆతనిని (ప్రాణివి) అగుమని చెప్పఁగా ఆయన ఆయెను. 60. ఇది నీ ప్రభువు నుండి వచ్చిన సత్యము. కావున నీవు సందేహించువారిలో చేరకుము. 61. నీకు వాస్తవమైన విషయము తెలిసిన తరువాత దానిఁగూర్చి నీతో నెవరు వివాదములాడుదురో వారితోరండు? మా కుమారులను, మీ కుమారులను, మా స్త్రీలను, మీ స్త్రీలను, మా యాత్మలను, మీ యాత్మలను పిలిచికొని మన మందఱము మొఱపెట్టుదము. అసత్యవాదులకు దేవుని శాపము గలుగుఁగాక అని చెప్పికొందము. అని చెప్పుము. 62. నిశ్చయముగా ఈ విషయము సత్యమైనది. దేవుఁడు తప్ప వేఱుపూజ్యుఁడు లేఁడు. నిశ్చయముగా దేవుఁడే సర్వశక్తుఁడు సర్వజ్ఞుఁడు.

63. ఫ-ఇన్-తవల్-లౌ-ఫ-ఇన్నల్లాహ-అలీముమ్-బిల్-ముఫ్-సిదీన్. 64. ఖుల్-యా-అహ్‌లల్-కితాబి-తఆలౌ-ఇలా-కలి-మతిన్-సవా-ఇమ్-బైన-నా-వ-బైన-కుమ్-అల్లా-నత్-బుద-ఇల్-లల్లాహ-వలా-నుష్-రిక-బిహీ-షై-అన్-వలా-యత్-త-ఖిజ-బత్-జునా-బత్-జన్-అర్బా-బమ్మిన్-దూ-నిల్లాహి-ఫ-ఇన్-తవల్-లౌ-ఫఖూ-లుష్-హదూ-బి-అన్నా-ముస్లిమూన్. 65. యా-అహ్‌లల్-కితాబి-లిమ-తుహాజ్-జూన-ఫీ-ఇబ్రాహీమ-వమా-ఉన్-జిల-తిత్‌తౌరాతు-వల్-ఇన్-జీలు-ఇల్లా-మిమ్-బత్-దిహీ-అఫలా-తత్-ఖీలూన్. 66. హా-అన్తుమ్-హా-ఉ-లాఇ-హా-జజ్-తుమ్-ఫీమా-లకుమ్-బిహీ-ఇల్మున్-ఫలిమ-తుహాజ్-జూన-ఫీమా-లైస-లకుమ్-బిహీ-ఇల్మున్-వల్లాహు-యత్-లము-వ-అన్తుమ్-లా-తత్-లమూన్. 67. మాకాన-ఇబ్రాహీము-యహూ-దియ్యన్-వలా-నస్-రా-నియ్యన్-వలాకిన్-కాన-హనీఫమ్-ముస్లిమన్-వమా-కాన-మినల్-ముష్ రికీన్. 68. ఇన్న-అౌల-న్నాసి-బి-ఇబ్రాహీమ-లల్లజీనత్-తబ-ఊహు-వ-హాజన్-న-బియ్యు-వల్ల-జీన-ఆమనూ-వల్లాహు-వలియ్యుల్-మూమినీన్. 69. వద్దత్-తా-ఇఫతుమ్-మిన్-అహ్లిల్-కితాబి-లౌ-యుజిల్లూనకుమ్-వమా-యుజిల్లూన-ఇల్లా-అన్ పుసహూమ్ వమా-యష్-ఉరూన్. 70. యా-అహ్లల్-కితాబి-లిమ-తక్-ఫురూన-బి-ఆయా-తిల్లాహి-వఅన్-తుమ్-తష్-హదూన్.


تلك الرسل ٣ ٥٩ ال عمرن ٣

فَإِنْ تَوَلَّوْا فَإِنَّ اللَّهَ عَلِيمٌ بِالْمُفْسِدِينَ ﴿٦٣﴾ قُلْ يَا أَهْلَ ع ١٤
الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا
اللَّهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا وَلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا أَرْبَابًا
مِنْ دُونِ اللَّهِ ۚ فَإِنْ تَوَلَّوْا فَقُولُوا اشْهَدُوا بِأَنَّا مُسْلِمُونَ ﴿٦٤﴾
يَا أَهْلَ الْكِتَابِ لِمَ تُحَاجُّونَ فِي إِبْرَاهِيمَ وَمَا أُنْزِلَتِ التَّوْرَاةُ
وَالْإِنْجِيلُ إِلَّا مِنْ بَعْدِهِ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٥﴾ هَا أَنْتُمْ
هَٰؤُلَاءِ حَاجَجْتُمْ فِيمَا لَكُمْ بِهِ عِلْمٌ فَلِمَ
تُحَاجُّونَ فِيمَا لَيْسَ لَكُمْ بِهِ عِلْمٌ ۚ وَاللَّهُ يَعْلَمُ وَأَنْتُمْ
لَا تَعْلَمُونَ ﴿٦٦﴾ مَا كَانَ إِبْرَاهِيمُ يَهُودِيًّا وَلَا نَصْرَانِيًّا وَ
لَٰكِنْ كَانَ حَنِيفًا مُسْلِمًا ۖ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿٦٧﴾
إِنَّ أَوْلَى النَّاسِ بِإِبْرَاهِيمَ لَلَّذِينَ اتَّبَعُوهُ وَهَٰذَا
النَّبِيُّ وَالَّذِينَ آمَنُوا ۗ وَاللَّهُ وَلِيُّ الْمُؤْمِنِينَ ﴿٦٨﴾
وَدَّتْ طَائِفَةٌ مِنْ أَهْلِ الْكِتَابِ لَوْ يُضِلُّونَكُمْ ۖ
وَمَا يُضِلُّونَ إِلَّا أَنْفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ﴿٦٩﴾ يَا أَهْلَ
الْكِتَابِ لِمَ تَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَأَنْتُمْ تَشْهَدُونَ ﴿٧٠﴾
منزل ١

63. ఆ పిదపవారు ఒప్పుకొనక తిరిగిపోయినచో ఉపద్రవములు చేయువారిని దేవుఁడే ఎఱుఁగును. 64. ఓ గ్రంథములు గలవారలారా! మీ యొద్దను, మా యొద్దను సమముగానున్న ధర్మమునకు రండు. (అదేమన) మనము దేవునే పూజింపవలెను. అతనికి సాటి కల్పింపరాదు. మఱియు దేవుని వదలి ఎవరును, ఇతరులను ప్రభువులఁ జేసికొనఁగూడదు.' అని ఓ ప్రవక్త! పలుకుము. పిదప వారు నమ్మకింపక తిరిగిపోయినచో 'మేము దేవునికి విధేయులమైతిమని మీరు సాక్షులుగ నుండుఁడు' అని వారితో పలుకుము. 65. ఓ గ్రంథముగలవారలారా! మీ రెందులకు ఇబ్రాహీము విషయమున వాదులాడుచున్నారు. తౌరాతు, ఇన్జీలు గ్రంథములు ఆతని తరువాతనే యొసంగఁబడినవి. మీరది గ్రహింపరేమి? 66. నరే! మీరు మీకు కొంతదెలిసియున్న విషయమును గూర్చి వాదులాడితిరి. ఇఁక మీ కేమియుఁదెలియని విషయమును గూర్చి యెందులకు వాదులాడుచున్నారు? అది దేవునికిఁ దెలియును, మీకుఁదెలియదు. 67. ఇబ్రాహీము, యహూదీగాగాని నస్రానీగా గాని లేకుండెను, కాని హనీఫీగాను, విధేయుఁడుగా నుండెను. మఱియు ముష్రికులతో చేరిన యాతఁడును కాఁడు. 68. ఆతని ననుసరించినవారును ఈ ప్రవక్తయు, విశ్వసించినవారును, ఇబ్రాహీమునకు చేరినవారు. దేవుఁడు విశ్వాసులకు రక్షకుఁడు.. 69. గ్రంథముగలవారిలో కొందఱు మిమ్మునన్మార్గమునుండి తొలఁగించుటకు ఇష్టపడుదురు. వారు తమ్ముతామే దుర్మార్గములో పడవేసికొనుచున్నారు. వారు (దానిని) గ్రహింపరు. 70. ఓ గ్రంథము గలవారలారా! మీరు తెలిసియు ఎందులకు దేవుని సూచనలను తిరస్కరించుచున్నారు?

71. యాఅహ్లల్-కితాబి-లిమ తల్-బిసూనల్-హఖ్ఖి-బిల్-బాతిలి-వతక్-తుమూనల్-హఖ్ఖ-వఅన్-తుమ్-తత్-లమూన్. 72. వఖా-లత్-తాఇ-ఫతుమ్-మిన్-అహ్లిల్-కితాబి-ఆమినూ-బిల్లజీ-ఉన్-జిల-తలల్ల జీన-ఆమనూ-వజ్‌హన్ నహారి-వక్-ఫురూ-ఆఖిరహూ-ల-అల్లహుమ్-యర్-జిఊన్. 73. వలా-తూమినూ-ఇల్లా-లిమన్-తబిత-దీన కుమ్ ఖుల్-ఇన్నల్-హుదా-హుదల్లాహి-అన్-యూతా-అహదుమ్-మిస్-ల-మా-ఉతీతుమ్-ఔయుహాజ్జూ-కుమ్ఇన్ద-రబ్బి-కుమ్-ఖుల్-ఇన్నల్-ఫజ్‌ల-బి-యదిల్లాహి-యూతీహి-మన్-యషాఉ-వల్లాహు-వాసి-ఉన్-తలీమ్. 74. యఖ్-తస్సు-బిరహ్-మతీహీ-మన్-యషాఉ-వల్లాహు-జుల్-ఫజ్-లిల్-తజీమ్. 75. వ-మిన్-అహ్-లిల్-కితాబి-మన్-ఇన్-తామన్-హు-బిఖిన్‌తారిన్-యు-అద్దిహీ-ఇలైక-వ-మిన్-హుమ్-మన్-ఇన్-తామన్-హు-బి-దీనారిల్-లా-యు-అద్దిహీ-ఇలైక-ఇల్లా-మాదుమ్-తలైహి-ఖాఇమన్-జాలిక-బి-అన్న-హుమ్-ఖాలూ-లైస-అలైనా-ఫిల్ ఉమ్మియీన-సబీ-లున్-వ-యఖూలూన-తలల్లా-హిల్-కజిబ-వ-హుమ్-యత్-లమూన్. 76. బలా-మన్-ఔఫా-బిఅహ్ది-హీ-వత్తఖా-ఫ-ఇన్నల్లాహ యు-హిబ్బుల్-ముత్తఖీన్. 77. ఇన్నల్లజీన-యష్తరూన-బిఅ-హ్ది-ల్లాహి వఐమాని హిమ్-సమనన్-ఖలీలన్-ఉలా-ఇక-లా-ఖలాఖ-లహుమ్-ఫిల్-ఆఖిరతి-వలా-యుకల్లిము-హుముల్లా హు-వలా-యన్-జురు-ఇలై-హిమ్-యౌమల్-ఖియామతి-వలా-యుజెక్కీ-హిమ్-వలహుమ్-తజా-బున్-అలీమ్.



71. ఎందులకు మీరు సత్యముతో అసత్యము కలుపుచున్నారు? మీరు తెలిసియు సత్యమును ఏల దాచుచున్నారు. 72. గ్రంథము గలవారిలో కొందఱు, 'ముసల్మానులకు నొసంగఁబడిన దానిని దినారంభములో మీరు విశ్వసించి దినాంతమున తిరస్కరింపుఁడు. అటులైనవారు మరలుదురేమో' అని పలికిరి. 73. మీ మతమును అనుసరించినవారినితప్ప ఇతరులను నమ్మకుఁడు అని వారుపలికిరి. నిశ్చయముగా దేవుఁడు చూపుమార్గమే సన్మార్గము. మీకు నొసంగఁబడినట్లు ఇతరులకు నొసంగఁబడుననియు లేక మీ ప్రభువునొద్ద మీతో వాదులాడుదురని, (ఇట్లు పలుకుదురా! అని) ఓ ముహమ్మదు! పలుకుము, అనుగ్రహము దేవునిచేతిలో నున్నది. ఆతఁడు తాను కోరిన వారిని అనుగ్రహించును. దేవుఁడు చాల అనుగ్రహించు వాఁడు సర్వజ్ఞుఁడు. 74. దేవుఁడు తాను ఇష్టపడినవారికి తన అనుగ్రహము ప్రత్యేకించును. దేవుఁడు గొప్ప అనుగ్రహము గలవాఁడు. 75. గ్రంథముగలవారిలో కొందఱు, నీవు వారియొద్ద ఒక రాశి ధనము అమానతుగా ఉంచినచో వారు దానిని తిరిగియిచ్చి వేయుదురు. వారిలో కొందఱు, నీవు ఒక్కదీనారము వారియొద్ద అమానతుగా నుంచినచో నీవు వారి తలపై నెక్కి నిలుచునంతవఱకు దానిని తిరిగి యిచ్చివేయరు. అది ఎందుకనఁగా వారు, 'ఉమ్మీ' (అరబ్బు)ల విషయము మాపై ఎట్టి దోషములేదు అని పలికిరి. వీరు తెలిసియు దేవునిపై అసత్యములు మోపుచున్నారు. 76. ఎందులకు దోషము కాదు! ఎవరు తమ ఖరారును పూర్తిచేసి దేవునికి భయపడుదురో అట్టి భక్తులను దేవుఁడు ప్రేమించును. 77. ఎవరు తాము దేవునితో జేసిన ఖరారునకును తమ ప్రమాణములకును బదులుగ కొంత ధనము పుచ్చుకొనుచున్నారో అట్టివారికి పరలోకమం దెట్టిభాగము లేదు. దేవుఁడు వారితో మాటలాడఁడు. తీర్పుదినమున వారివైపు చూడఁడు. వారిని పరిశుద్ధులుగాఁ జేయఁడు. వారికి దుఃఖకరమైన బాధయున్నది.

78. వ-ఇన్న మిన్‌హుమ్-లఫరీఖన్-యల్-ఊన-అల్-సినత-హుమ్-బిల్-కితాబి-లి-తహ్-సబూహు-మినల్-కితాబి-వమా-హువ-మినల్-కితాబి-వయఖూలూన-హువ-మిన్ ఇన్దిల్లాహి-వమా-హువ-మిన్-ఇన్దిల్లాహి-వ-యఖూలూన-అలల్లాహిల్-కజిబ-వహుమ్-యతే-లమూన్. 79. మాకాన-లిబషరిన్-అన్-యూతియ-హుల్లాహుల్-కితాబ-వల్-హుక్మ-వన్-నుబువ్వత సుమ్మ-యఖూల-లిన్నాసి-కూనూ-ఇబాదల్-లీ-మిన్-దూనిల్లాహి-వ-లాకిన్-కూనూ-రబ్బానియ్యీన-బిమా-కున్తుమ్-తుతల్లి-మూనల్-కితాబ-వబిమా-కున్తుమ్-తద్‌రుసూన్. 80. వలా-యామురకుమ్-అన్-తత్-తఖిజుల్-మలా-ఇకత-వన్-నబియ్యీన-అర్-బాబన్-అయా-ముర్‌కుమ్-బిల్-కుఫ్రి-బత్-ద-ఇజ్-అన్తుమ్-ముస్లిమూన్ 81. వఇజ్-అఖజల్లాహు-మీసాఖన్-నబియ్యీన-లమా-ఆతైతుకుమ్-మిన్-కితాబిన్-వహిక్మతిన్-సుమ్మ-జా-అకుమ్-రసూలుమ్-ముసద్దిఖుల్-లిమా-మ-తకుమ్-లతూ-మిన్నబీహీ-వలతన్-సురున్నహూ-ఖాల-అ-అఖ్-రర్-తుమ్-వ-అఖజ్-తుమ్-తలా-జాలికుమ్-ఇస్రీ ఖాలూ-అఖ్-రర్నా-ఖాల-ఫష్ హదూ-వ-అనా-మస్‌తకుమ్-మినష్-షాహిదీన్. 82. ఫమన్-తవల్లా-బత్‌ద-జాలిక-ఫ-ఉలా-ఇక-హుముల్-ఫాసిఖూన్. 83. అఫ గైర-దీనిల్లాహి-యబ్-గూన-వలహూ-అస్లమ-మన్‌ఫిస్-సమావాతి-వల్-అర్-జి తౌఅన్-వ-కర్‌హన్-వ-ఇలైహి-యుర్-జఊన్.



78. వారిలో కొందఱు తమ నాలుకలను త్రిప్పి గ్రంథమును చదువుదురు. మీరు అది గ్రంథములోనిది అని తలఁచుటకు (అట్లు చదువుదురు). అది గ్రంథమునకు చేరినది కాదు. వారు అది దేవుని యొద్ద నుండి వచ్చినది అని పలుకుదురు. అది దేవుని నుండి వచ్చినది కాదు. వారు తెలిసియు దేవునిపై అసత్యములు పలుకు చున్నారు. 79. దేవుఁడు గ్రంథమును జ్ఞానమును ప్రవక్త పదవియు ఏ మానవునకు నొసంగునో ఆతఁడు ప్రజలతో మీరు దేవుని వదలి నాకు భక్తులు కండు అని చెప్పఁదగదు. కాని ఆతఁడు మీరు దేవుని వారలుకండు అని చెప్పను. ఎందుకన మీరు గ్రంథమును నేర్పుచుంటిరి. మఱి దానిని పఠించుచుంటిరి. 80. మీరు దేవదూతలను ప్రవక్తలను దైవములుగా చేసికొనుఁడు అని చెప్పుట ఆతనికితగదు. ఏమి ఆతఁడు మీరు విశ్వాసులైన తరువాత మీకు అవిశ్వాసము బోధించునా? 81. దేవుఁడు ప్రవక్తలనుండి వాగ్దానము పుచ్చుకొన్నపుడు "మీకు నేను గ్రంథమును ఒసంగిన పిదప మీ యొద్దకు మీ గ్రంథమును సత్యపఱచునట్టి ప్రవక్త వచ్చినచో మీరు ఆ ప్రవక్తను విశ్వసింపలెను. ఆతనికి తోడుపడవలెను. ఏమి మీరు ఖరారు చేసితిరా! నా నిబంధనమును ఒప్పుకొంటిరా" అని పలుకఁగా మేము ఖరారు చేసితిమి అని చెప్పిరి. దేవుఁడు మీరు సాక్షులుగ నుండుఁడు. నేనును మీతో సాక్షిగ నుందునని సెలవిచ్చెను. 82. దాని పిదప నెవరు తిరస్కరించి మరలుదురో వారే అవిధేయులు. 83. ఏమి వారు దేవుని మతము తప్ప వేఱు మతము కోరుచున్నారా? ఆకాశములోను భూమిలోనున్న వారందఱు ఇష్టముతోను అనిష్టముతోను దేవునికి లోఁబడియున్నారు. ఆతని యొద్దకే అందఱు మరలి పోవలసి యున్నది.

84. ఖుల్-ఆ-మన్నా-బిల్లాహి-వ-మా-ఉన్-జిల-అలైనా-వ-మా-ఉన్ జిల-తిలా-ఇబ్రాహీమ-వ-ఇస్మా-ఈల-వ-ఇస్-హాఖ-వ-యత్-ఖూబ-వల్-అస్బాతి-వమా-ఊతియ-మూసా-వ-ఈసా-వన్-నబియ్యూన-మిర్-రబ్బి-హిమ్-లా-నుఫ్‌రిఖు-బైన-అహదిమ్-మిన్-హుమ్-వ-న-హ్‌ను-లహూ-ముస్లి-మూన్. 85. వ-మన్-యబ్‌తగి-గైరల్-ఇస్లామి-దీనన్-ఫ-లన్-యుఖ్బల-మిన్‌హు-వహు-వ-ఫిల్-ఆఖరతి-మినల్ - ఖాసిరీన్. 86. కైఫ-యహ్-దిల్లాహు-ఖౌమన్-క-ఫరూ-బత్‌ద ఈమా-నిహిమ్-వషహిదూ-అన్నర్-రసూల-హఖ్-ఖున్-వ-జాఅ-హుముల్-బయ్యి-నాతు-వల్లాహు-లాయహ్‌దిల్-ఖౌమజ్-జాలిమీన్. 87. ఉలా-ఇక-జజా-ఉహుమ్-అన్న-తిలై-హిమ్-లత్-నతల్లాహి వల్-మలా-ఇకతి-వన్నాసి-అజ్-మఈన్. 88. ఖాలిదీన-ఫీ-హా-లాయుఖఫ్-ఫు-తన్-హుముల్-తజాబు-వలా-హుమ్-యున్-జరూన్. 89. ఇల్లల్-లజీన-తాబూ-మిమ్-బత్‌ది-జాలిక-వ-అస్-లహూ-ఫ-ఇన్నల్లాహ-గఫూరుర్-రహీమ్. 90. ఇన్నల్ల-జీన-కఫరూ-బత్-ద-ఈమా-నిహిమ్-సుమ్మజ్-దాదూ-కుఫ్‌రల్-లన్-తుఖ్-బల-తౌబతు-హుమ్-వ-ఉలా-ఇక-హుముజ్-జాల్లూన్. 91. ఇన్నల్ల జీన-కఫరూ-వమాతూ-వ-హుమ్-కుఫ్-ఫారున్-ఫలన్-యుఖ్-బల-మిన్-అహ-దిహిమ్-మిల్-ఉల్-అర్‌జి-జహ-బన్-వల-విఫ్-తదా-బిహీ-ఉలా-ఇక-లహుమ్-తజాబున్-అలీ-మున్-వమా-లహుమ్-మిన్-నాసి-రీన్.



84. 'మేము దేవునిని, మాకు నొసంగఁబడిన దానిని, ఇబ్రాహీమునకును, ఇస్మాయీలునకును, ఇస్‌హాఖునకును,యాఖూబునకును, ఆతని పుత్రులకును, మూసాకును, ఈసాకును సర్వప్రవక్తలకును తమ ప్రభువునుండి లభించిన దానిని విశ్వసించితిమి. వారిలో నెవరి మధ్యను భేదము పాటింపము. మేము దేవునికే విధేయులము' అని పలుకుఁడు. 85. ఎవఁడు ఇస్లామ్ మతము తప్ప వేఱు మతము కోరునో అది ఎన్నఁటికిని అంగీకరింపఁబడదు. అతఁడు పరలోకము నందు నష్టము పొందువారితో చేరును. 86. విశ్వసించి, ప్రవక్త సత్యమని సాక్ష్యమిచ్చు వారియొద్దకు స్పష్టమైన సూచనలు వచ్చిన పిదపను, అవిశ్వాసులైన జనులకు దేవుఁడు ఎట్లు సన్మార్గము చూపును? దేవుఁడు దుర్మార్గులకు సన్మార్గము చూపఁడు. 87. అట్టివారికి శిక్షయు, వారిపై దేవుని యొక్కయు సర్వజనుల యొక్కయు శాపమున్నది. 88. అందువారు సదాయుందురు. వారి బాధ తగ్గదు. వారికి వ్యవధి లభింపదు. 89. కాని ఆ పిదప ఎవరు క్షమాపణకోరి సత్కార్యములు చేయుదురో వారిని నిశ్చయముగా దేవుఁడు క్షమించువాఁడు దయాళువు. 90. ఎవరు విశ్వసించిన తరువాత తిరస్కరించి, ఆ తిరస్కారములోనేవృద్ధి పొందుచుందురో వారి క్షమాపణ అంగీకరింపఁబడదు. అట్టివారే పరమ దుర్మార్గులు. 91. ఎవరు విశ్వసింపక అవిశ్వాసులుగానే మృతినొందిరో అట్టివారు భూమినిండుగ బంగారు తమ పాప పరిహారార్థముగా నిచ్చినను అంగీకరింపఁబడదు. అట్టి వారికి దుఃఖకరమైన బాధగలదు. వారికి ఎవరును సహాయులు లేరు.

92. లన్-తనా-లుల్-బిర్ర-హత్తా-తున్-ఫిఖూ-మిమ్మా-తుహిబ్బూన్. వమా-తున్-ఫిఖూ-మిన్-షైఇన్-ఫ-ఇన్నల్లాహ-బిహీ-అలీమ్. 93. కుల్లుత్-తఆమి-కాన-హిల్లల్-లిబనీ-ఇస్రాఈల-ఇల్లా-మాహర్రమ-ఇస్రాఈలు-తలా-నఫ్-సిహీ-మిన్-ఖబ్లి-అన్-తునజ్-జలత్-తౌరాతు-ఖుల్-ఫాతూ-బిత్-తౌరాతి-వత్లూహా-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 94. ఫమ-నిఫ్-తరా-తలల్లాహిల్-కజిబ-మిమ్-బత్-ది-జాలిక-ఫ-ఉలా-ఇక-హుముజ్-జాలి-మూన్. 95. ఖుల్-సదఖల్లాహు-వత్-తబిఊ-మిల్లత-ఇబ్రాహీమ హనీఫన్-వమా-కాన-మినల్-ముష్రికీన్. 96. ఇన్న-అవ్వల బైతిన్-ఉజిత-లిన్నాసి-లల్ల జీ-బి-బక్కత-ముబారకన్-వ-హుదల్ లిల్-తలమీన్. 97. ఫీహి-ఆయా-తుమ్-బయ్యినాతుమ్-మఖాము-ఇబ్రాహీమ-వమన్-దఖలహూ-కాన-ఆమినన్-వలిల్లాహి-తలన్నాసి-హిజ్-జుల్-బైతి-మనిస్-తతా-త-ఇలైహి-సబీలా. వ-మన్-కఫర-ఫ-ఇన్నల్లా-హ-గనియ్యున్-తనిల్-తలమీన్. 98. ఖుల్-యా-అహ్లల్-కితాబి-లిమ-తక్-పురూన-బి-ఆయాతిల్లాహి-వల్లాహు-షహీదున్-తలా-మా-తత్-మలూన్. 99. ఖుల్-యా-అహ్లల్-కితాబి-లిమ-తసుద్దూన-తన్-సబీ-లిల్లాహి-మన్-ఆమన-తబ్-గూనహా-ఇవజన్-వఅన్తుమ్-షుహదాఉ-వమల్లాహు-బి-గాఫిలిన్-తమ్మా-తత్-మలూన్. 100. యా-అయ్యుహల్ల జీన-ఆమనూ-ఇన్-తుతీఊ-ఫరీఖమ్-మినల్ల-జీన-ఊ-తుల్-కితాబ-యరుద్దూకుమ్-బత్-ద-ఈమానికుమ్-కాఫిరీన్.


لن تنالوا ٤ ٦٣ ال عمران ٣

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۚ وَمَا تُنْفِقُوْا
مِنْ شَيْءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ﴿٩٢﴾ كُلُّ الطَّعَامِ كَانَ حِلًّا لِّبَنِيْٓ
اِسْرَآءِيْلَ اِلَّا مَا حَرَّمَ اِسْرَآءِيْلُ عَلٰى نَفْسِهٖ مِنْ قَبْلِ اَنْ
تُنَزَّلَ التَّوْرٰىةُ ۗ قُلْ فَاْتُوْا بِالتَّوْرٰىةِ فَاتْلُوْهَآ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿٩٣﴾ فَمَنِ افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ مِنْۢ بَعْدِ ذٰلِكَ
فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿٩٤﴾ قُلْ صَدَقَ اللّٰهُ ۗ فَاتَّبِعُوْا مِلَّةَ اِبْرٰهِيْمَ
حَنِيْفًا ۭ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿٩٥﴾ اِنَّ اَوَّلَ بَيْتٍ وُّضِعَ لِلنَّاسِ
لَلَّذِيْ بِبَكَّةَ مُبٰرَكًا وَّهُدًى لِّلْعٰلَمِيْنَ ﴿٩٦﴾ فِيْهِ اٰيٰتٌۢ بَيِّنٰتٌ مَّقَامُ
اِبْرٰهِيْمَ ۚ وَمَنْ دَخَلَهٗ كَانَ اٰمِنًا ۭ وَلِلّٰهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ
مَنِ اسْتَطَاعَ اِلَيْهِ سَبِيْلًا ۭ وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِيٌّ عَنِ
الْعٰلَمِيْنَ ﴿٩٧﴾ قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ۤ وَاللّٰهُ
شَهِيْدٌ عَلٰي مَا تَعْمَلُوْنَ ﴿٩٨﴾ قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ تَصُدُّوْنَ عَنْ
سَبِيْلِ اللّٰهِ مَنْ اٰمَنَ تَبْغُوْنَهَا عِوَجًا وَّاَنْتُمْ شُهَدَآءُ ۭ وَمَا اللّٰهُ
بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿٩٩﴾ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنْ تُطِيْعُوْا فَرِيْقًا
مِّنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ يَرُدُّوْكُمْ بَعْدَ اِيْمَانِكُمْ كٰفِرِيْنَ ﴿١٠٠﴾

منزل ١

92. మీకు ప్రియమైనదానిని ఖర్చుచేయనంతవఱకు మీరు పుణ్యము పొందఁజాలరు, మీరు ఖర్చు చేయునది దేవునికి తెలియును. 93. తౌరాతుగ్రంథ మొసంగఁబడక పూర్వము, యాఖూబు తన ఆత్మకు నిషేధించుకొన్న వస్తువులు తప్ప, అన్ని ఆహారపదార్థములు ఇస్రాయీలు సంతతివారికి ధర్మమైనవిగా నుండినవి. మీరు సత్యవంతులైనచో తౌరాతును తీసికొనిరండు. దానిని పఠింపుఁడు అని ఓ ప్రవక్తా! పలుకుము. 94. మరల ఎవరు దాని పిదప దేవునిపై అసత్యములు కల్పింతురో వారు దుర్మార్గులు. 95. దేవుఁడు సత్యము పలికెను. కావున సన్మార్గుఁడగు ఇబ్రాహీము మతము ననుసరింపుఁడు. అని పలుకుము, ఆయన పెక్కు దైవారాధకులతో చేరిన ఆయన కాఁడు. 96. నిశ్చయముగా ప్రజలకొఱకు మొట్టమొదట (ప్రార్థనకై) నియమింపఁబడిన గృహము మక్కాపురములో నున్నది. అది శుభము గలదియు సర్వజనులకును సన్మార్గదర్శియు. 97. అందు మఖామె ఇబ్రాహీము మొదలగు స్పష్టమైన సూచనలును గలవు. అందు ప్రవేశించువానికి అభయము లభించును. అచ్చటికిపోవు శక్తిగల ప్రజలకు, ఆ గృహయాత్ర దేవుని కొఱకు చేయుట విధియైయున్నది. ఎవఁడు తిరస్కరించునో ఆతఁడు 'దేవుఁడు సర్వలోకములను లక్ష్యము చేయనివాఁడ' ని తెలిసి కొనునది. 98. ఓ గ్రంథముగల వారలారా! మీ రెందులకు దేవుని సూచనలను తిరస్కరించుచున్నారు. దేవుఁడు మీరు చేయు కర్మలకు సాక్షిగానున్నాఁడు, అని ఓ ప్రవక్తా! పలుకుము. 99. ఓ గ్రంథము గలవారలారా! మీరు తెలిసియు తప్పుత్రోవను కోరుచు విశ్వసించిన వారిని ఎందులకు దేవుని మార్గము నుండి ఆటంకపఱచుచున్నారు. మీరు చేయు కర్మలను గూర్చి దేవుఁడు అజాగ్రత్తగా లేఁడని ఓ ప్రవక్తా! పలుకుము. 100. ఓ విశ్వాసులారా! గ్రంథముగలవారిలోని కొందఱి మాట మీరు విని అనుసరించినచో, వారు మీ విశ్వాసమును క్షీణింపఁజేసి మిమ్ము అవిశ్వాసులుగా మార్చి వేయుదురు.

101. వకైఫ-తక్-ఫురూన-వఅన్తుమ్-తుత్లా-అలైకుమ్-ఆయా-తుల్లాహి-వఫీకుమ్-రసూలుహూ-వమన్-యత్-తసిమ్-బిల్లాహి-ఫఖద్-హుదియ-ఇలా-సిరాతిమ్-ముస్తఖీమ్.102. యా-అయ్యుహల్లజీన-అమనుత్-తఖుల్లాహ-హఖ్ఖ-తుఖాతిహీ-వలా-తమూ-తున్న-ఇల్లా-వఅన్తుమ్-ముస్లిమూన్. 103. వత్-తసిమూ-బిహబ్-లిల్లాహి-జమీఅన్-వలా-తఫ్రఖూ-వజ్-కురూ-నిత్-మతల్లాహి-తలైకుమ్-ఇజ్-కున్తుమ్-అత్-దా అన్-ఫ-అల్లఫ-బైన-ఖులూ-బికుమ్-ఫ-అస్-బహ్-తుమ్-బి-నిత్-మతిహీ-ఇఖ్-వానన్-వకున్తుమ్-తలా-షఫా-హుఫ్రతిమ్-మినన్-నారి-ఫ-అన్-ఖజకుమ్-మిన్హా-కజాలిక-యుబయ్యి-నుల్లాహు-లకుమ్-ఆయాతిహీ-ల-అల్లకుమ్-తహ్-తదూన్. 104, వల్-తకుమ్-మిన్-కుమ్-ఉమ్మతున్-యద్-ఊన-ఇలల్-ఖైరి-వ-యా-మురూన-బిల్-మత్-రూఫి-వయన్-హౌన-అనిల్-మున్కరి-వ-ఉలా-ఇక-హుముల్-ముఫ్-లిహూన్, 105, వలా-తకూనూ-కల్లజీన-తఫ్రఖూ-వఖ్-తలఫూ-మిమ్-బత్-ది-మాజా-అహుముల్-బయ్యినాతు-వ-ఉలాఇక-లహుమ్-తజాబున్-తజీమ్. 106. యౌమ-తబ్-యజ్-జు-వుజూహున్-వతస్-వద్దు-వుజూహున్-ఫ-అమ్మల్లజీ-నస్-వద్దత్-వుజూహు-హుమ్-అ-కఫర్తుమ్-బత్-ద-ఈమానికుమ్-ఫజూఖుల్-అజా-బ-బిమా-కున్తుమ్-తక్ఫురూన్ 107. వ-అమ్మల్లజీ-నబ్-యజ్జత్-వుజూహు-హుమ్-ఫ-ఫీ-రహ్మతిల్లాహి-హుమ్-ఫీహా-ఖాలిదూన్. 108. తిల్క-ఆయాతుల్లాహి-నత్లూహా-తలైక-బిల్-హఖ్ఖి-వ-మల్లాహు-యురీదు-జుల్ మల్-లిల్-తలమీన్.



101. దేవుని వాక్యములు మీకు చదివి వినిపింపఁబడుచున్నవి. మీలో దేవుని ప్రవక్తయును గలఁడు. మీరెట్లు అవిశ్వాసులు కాఁగలరు. ఎవఁడు స్థిరముగా దేవుని ఆశ్రయించెనో వాఁడు స్థిరమైన సన్మార్గము పొందెను. 102. ఓ విశ్వాసులారా! మీరు దేవునికి భయపడవలసిన రీతిగా భయపడుఁడు. మఱియు మీరు ముసల్మానులుగానే మృతినొందవలెను. 103. మీరందఱునుకూడి దేవుని త్రాటిని గట్టిగా పట్టుకొనుఁడు. భిన్నాభిప్రాయులు కాకుండుఁడు. దేవుఁడు మీయెడ చూపిన అనుగ్రహమును జ్ఞప్తికిఁదెచ్చికొనుఁడు. మీరు ఒకరికొకరు శత్రువులుగా నున్నప్పుడు మీ హృదయములలో ప్రేమను కల్పించెను. కావున మీరు ఆతని అనుగ్రహము వలన ఒకరికొకరు సోదరులైతిరి. మీరు అగ్నిగుండపు టొడ్డుననుంటిరి. దేవుఁడు దానినుండి మిమ్ము తప్పించెను. మీరు సన్మార్గము పొందుదురని దేవుఁడు తన వాక్యములను మీకు స్పష్టముగా నిట్లు తెలుపుచున్నాఁడు. 104. మీలో నొక సంఘము ధర్మమార్గమునకు పిలుచునదియు సత్కార్యములు చేయుటకై అజ్ఞాపించునదియు పాపకార్యములను నిషేధించునదియు ఉండవలెను. అట్టి సంఘములోనివారే విజయము పొందువారు. 105. ఎవరు స్పష్టమైన అజ్ఞలు వచ్చిన పిదప భిన్నాభిప్రాయులై కలహించిరో వారివలె మీరు కాకుండుఁడు. అట్టివారికి గొప్పబాధ యున్నది. 106. ఆ దినమున, కొందఱి ముఖములు తెల్లని వగును. మఱికొందఱి ముఖములు నల్లనివగును. కావున ఎవరి ముఖములు నల్లనివగునో వారితో "మీరు విశ్వసించిన పిదప అవిశ్వాసులైతిరి గదా! ఇఁక అవిశ్వాస ఫలితమగు నరకబాధ అనుభవింపుఁడు" అని చెప్పఁబడును. 107. ఎవరి ముఖములు తెల్లనివాయెనో వారు దేవుని కృపకు పాత్రులగుచున్నారు. వారు దేవుని కృప అను స్వర్గములో సదా యుందురు. 108. ఇవి దేవుని వాక్యములు, వానిని వాస్తవముగ చదివి నీకు వినిపించుచున్నారము. దేవుఁడు ప్రజలకు అన్యాయము చేయఁగోరఁడు.

109. వలిల్లాహి-మాఫిస్-సమావాతి-వమా-ఫిల్-అర్‌జి-వ-ఇలల్లాహి-తుర్-జఉల్-ఉమూర్. 110. కున్తుమ్-ఖైర-ఉమ్మతిన్-ఉఖ్‌రిజత్-లిన్నాసి-తామురూన-బిల్-మఅ్‌రూ-ఫి-వతన్-హౌన-తనిల్-మున్ కరి-వతూమి నూన-బిల్లాహి-వలౌ-ఆమన-అహ్‌లుల్-కితాబి-లకాన-ఖైరల్ - లహుమ్. మిన్ - హుముల్-మూమినూ-న-వ-అక్-సరు-హుముల్-ఫాసిఖూన్. 111. లన్-యజు-ర్రూకుమ్-ఇల్లాఅజేన్. వఇన్-యుఖా-తిలూకుమ్-యువల్లూ-కుముల్-అద్బార-సుమ్మ-లాయున్-సేరూన్. 112. జురిబత్-తలైహిము-జ్-జిల్లతు-ఐన మా-సుఖిఫూ-ఇల్లా-బిహేబ్-లిమ్-మినల్లాహి-వహేబ్లిమ్-మినన్నాసి-వ-బాఊ-బిగజబిమ్-మినల్లాహి-వజురిబత్-తలైహిముల్-మస్కన-తు-జాలిక-బిఅన్నహుమ్-కానూ-యక్‌ఫురూన-బి-ఆయాతిల్లాహి-వ-యఖ్‌తులూనల్-అంబియాఅ-బిగైరి-హేఖ్ ఖీన్-జాలిక-బిమా-అసౌ-వ-కానూ-యత్-తదూన్. 113. లైసూ-సవాఅన్-మిన్-అహ్లిల్-కితాబి-ఉమ్మతున్-ఖాఇమతున్-యత్లూన-ఆయాతిల్లాహి-ఆనా-అల్-లైలి-వహుమ్-యస్‌జుదూన్. 114. యూమి-నూన-బిల్లాహి-వల్-యౌమిల్-ఆఖిరి-వయామురూన-బిల్-మఅ్‌రూఫి-వయన్-హౌన-అనిల్-మున్‌కరి-వయుసారి-ఊన-ఫిల్-ఖైరాతి-వ ఉలాఇక-మినన్-సాలిహీన్. 115. వమాయఫ్‌అలూ-మిన్‌ఖైరిన్-ఫలన్-యుక్-ఫరూహు-వల్లాహు-తలీమున్-బిల్-ముత్త-ఖీన్.



لن تنالوا ٤ ٦٥ ال عمرن ٣

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَاِلَى اللّٰهِ تُرْجَعُ
الْاُمُوْرُ ١٠٩ كُنْتُمْ خَيْرَ اُمَّةٍ اُخْرِجَتْ لِلنَّاسِ تَاْمُرُوْنَ ع ١١ ٢
بِالْمَعْرُوْفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَتُؤْمِنُوْنَ بِاللّٰهِ ۭ وَلَوْ
اٰمَنَ اَهْلُ الْكِتٰبِ لَكَانَ خَيْرًا لَّهُمْ ۭ مِنْهُمُ الْمُؤْمِنُوْنَ وَاَكْثَرُهُمُ
الْفٰسِقُوْنَ ١١٠ لَنْ يَّضُرُّوْكُمْ اِلَّآ اَذًى ۭ وَاِنْ يُّقَاتِلُوْكُمْ يُوَلُّوْكُمُ
الْاَدْبَارَ ۣ ثُمَّ لَا يُنْصَرُوْنَ ١١١ ضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ اَيْنَ مَا
ثُقِفُوْٓا اِلَّا بِحَبْلٍ مِّنَ اللّٰهِ وَحَبْلٍ مِّنَ النَّاسِ وَبَاۗءُوْ بِغَضَبٍ
مِّنَ اللّٰهِ وَضُرِبَتْ عَلَيْهِمُ الْمَسْكَنَةُ ۭ ذٰلِكَ بِاَنَّهُمْ كَانُوْا
يَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ الْاَنْۢبِيَاۗءَ بِغَيْرِ حَقٍّ ۭ ذٰلِكَ
بِمَا عَصَوْا وَّكَانُوْا يَعْتَدُوْنَ ١١٢ لَيْسُوْا سَوَاۗءً ۭ مِنْ اَهْلِ
الْكِتٰبِ اُمَّةٌ قَاۗىِٕمَةٌ يَّتْلُوْنَ اٰيٰتِ اللّٰهِ اٰنَاۗءَ الَّيْلِ وَ
هُمْ يَسْجُدُوْنَ ١١٣ يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ وَ
يَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُسَارِعُوْنَ
فِي الْخَيْرٰتِ ۭ وَاُولٰۗىِٕكَ مِنَ الصّٰلِحِيْنَ ١١٤ وَمَا يَفْعَلُوْا
مِنْ خَيْرٍ فَلَنْ يُّكْفَرُوْهُ ۭ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ ١١٥

منزل ١

109. ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే, సమస్తము దేవుని యొద్దకే మరలవలసియున్నది. 110. మీరు సర్వమతస్థుల కన్న శ్రేష్ఠులు. మీరు ప్రజల మేలుకొఱకు ఏర్పడితిరి. మీరు ధర్మమును బోధింతురు. అధర్మమును నిషేధింతురు. మీరు దేవునియందు విశ్వాసము గలిగి యుందురు. గ్రంథముగలవారు విశ్వసించినచో వారికి మేలైయుండును. వారిలో కొందఱు విశ్వాసులుగా నున్నారు. అందు అనేకులు, అవిధేయులుగా నున్నారు. 111. వారు మిమ్ము కొంచెము బాధించుటతప్ప ఎట్టి నష్టము మీకు కలిగింపఁజాలరు. వారు మీతో యుద్ధము చేసినచో మీకు వీఁపు చూపి పాఱిపోవుదురు. వారి కెట్టి సహాయమును లభింపదు. 112. వారు దేవునినుండియు ప్రజల నుండియు అభయదస్తావీజు పొందినతప్ప వారెచ్చట నుండినను వారి కవమానము విధింపఁబడెను. వారు దేవుని కోపమునకు పాత్రులైరి. కాన వారికి హీనదశయు విధింపఁబడెను. ఇది వారు దేవుని సూచనలను తిరస్కరించినందువలనను, అన్యాయముగా ప్రవక్తలను చంపుచుండినందువలనను, అవిధేయులైనందువలనను, నియమములు మించిపోవుచుండినందువలనను సంభవించెను. 113. వారందఱును సమానులుకారు, గ్రంథముగల వారిలోను కొందఱు సన్మార్గులు గలరు. వారు రాత్రులందు దేవుని వాక్యములు పఠించుచున్నారు. వారు సాష్టాంగపడుచున్నారు. 114. వారు దేవునియందును తుది దినమందును విశ్వాసము గలిగి యున్నారు. వారు, ధర్మమును బోధించుచు, అధర్మమును నిషేధించుచున్నారు, వారు సత్కార్యములకే పరుగెత్తుచున్నారు. వారు పుణ్యాత్ములలో చేరినవారు. 115. వారు చేయు ఎట్టి సత్కార్యమును తిరస్కరింపఁబడదు. భయభక్తులు గలవారిని దేవుఁడు బాగుగా నెఱుంగును.

116. ఇన్నల్ల జీన-కఫరూ-లన్-తుగ్‌నియ-తన్-హుమ్-అమ్‌వాలుహుమ్-వ-లా-ఔలాదుహుమ్-మినల్లాహి-షైఅన్-వఉలాఇక-అస్‌హాబున్నారి-హుమ్-ఫీహా-ఖాలిదూన్. 117. మసలు-మా-యున్‌ఫిఖూన-ఫీహాజిహిల్-హే-యాతిద్-దున్యా-కమసలి-రీహిన్-ఫీహా-సిర్రున్-అసాబత్-హర్‌స-ఖౌమిన్-జలమూ-అన్‌ఫు-సహుమ్-ఫఅహ్-లకత్‌హు-వమా-జలమ-హుముల్లాహు-వలా-కిన్-అన్ ఫుసహుమ్-యజ్‌లిమూన్. 118. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-లాతత్-తఖీజూ-బి-తౌనతమ్-మిన్-దూని కుమ్-లాయాలూనకుమ్-ఖబాలా. వద్దూ-మా-తనిత్తుమ్-ఖద్-బదతిల్-బగ్-జా-ఉ-మిన్-అఫ్‌వాహి-హిమ్-వమా-తుఖ్-ఫీ-సుదూరుహుమ్-అక్బరు-ఖద్-బైయన్నా- లకుముల్-ఆయాతి-ఇన్-కున్‌తుమ్-తత్-ఖీలూన్. 199. హా-అన్‌తుమ్-ఉలాఇ-తుహీ-బ్బూనహుమ్-వలా-యుహీబ్బూ-నకుమ్-వతూమినూన-బిల్-కితాబి-కుల్లిహీ వఇజా-లఖూకుమ్-ఖాలూ-ఆమన్నా-వఇజా-ఖలౌ-అజ్‌జూ-తలై కుముల్-అనామిల-మినల్-గై-జి-ఖుల్-మూతూ-బిగైజికుమ్-ఇన్నల్లాహ-తలీముమ్-బిజాతిస్-సుదూర్. 120. ఇన్‌తమ్-సస్‌కుమ్-హసనతున్-తసూహుమ్-వఇన్-తుసిబ్‌కుమ్-సయ్యిఅతున్-యఫ్‌రహూబిహా-వఇన్-తస్‌బిరూ-వతత్-తఖూ-లా-యజుర్రు కుమ్-కైదు హుమ్ షైఅన్-ఇన్నల్లాహ-బిమా-యత్‌మలూన-ముహీత్. 121. వఇజ్-గదౌత-వితున్-అహ్‌లిక-తుబవ్వి-ఉల్-ముమినీన-మఖాఇద-లిల్ ఖితాలి-వల్లాహు-సమీఉన్ -తలీమ్.



116. అవిశ్వాసులైనవారిని, వారి ధనమును, వారి బిడ్డలును, దేవుని శిక్షనుండి తప్పింపఁజాలరు. వారు నరకాగ్ని నివాసులు. అందు వారు సదాయుందురు. 117. వారు ఇహలోక జీవితములో చేయు ధనవ్యయము తీవ్రమైన చలిగాలి తగిలి నాశమొందిన దుర్మార్గుల పొలమును పోలియున్నది. దేవుఁడు వారియెడ అన్యాయము చేయలేదు. కాని వారే తమయాత్మలకు అన్యాయము చేసికొనుచున్నారు. 118. ఓ ముసల్మానులారా! మీరు తమ వారిని తప్ప నితరులను రహస్యము తెలుపునట్టి స్నేహితులుగాఁ జేసికొనకుఁడు, వారు మిమ్ము నాశము చేయుటకు శక్తివంచన లేకుండ ప్రయత్నింతురు. మీ నష్టమును వారు కోరుచున్నారు. వారి నోళ్ల నుండి వారి విరోధము బయలుపడుచున్నది. వారు తమ హృదయములలో దాఁచునది చాల అధికమైనది. మీకు తెలివియున్నచో మేము మీకు స్పష్టమైన సూచనలు తెలిపియున్నాము. 119. వినుఁడు! మీరు వారికి స్నేహితులుగా నున్నారు. వారు మీకు స్నేహితులుగా లేరు. మీరు అన్ని గ్రంథములను నమ్ముచున్నారు. వారు మీతో కలియునపుడు 'మేముకూడ ముసల్మానులమ'ని పలుకుదురు. వారేకాంతమున నున్నప్పుడు మీపైని కోపముతో తమ వ్రేళ్లను కఱచు కొందురు. మీరు మీ కోపమువలన చావుఁడని ఓ ప్రవక్తా! పలుకుము. నిశ్చయముగా దేవుఁడు హృదయములలో నున్నది యెఱుంగును. 120. మీకేదైన మేలు గలిగినచో వారికది దుఃఖము కలిగించును. మీకేదైన కీడు గలిగినచో వారికది సంతోషముగా నుండును. మీరు సహించుచు భయభక్తులు గలిగియుండినచో వారి కుట్రమీకెట్టి నష్టమును కలిగింపఁజాలదు. నిశ్చయముగా వారు చేయునది అంతయు దేవునికి ఆధీనమై యున్నది. 121. నీవు నీ యింటినుండి ప్రాతఃకాలమందు బయలుదేఱి యుద్ధమునకై ముసల్మానులకు స్థలములు నియమింపసాగితివి. దేవుఁడు సర్వము వినువాఁడు, సర్వజ్ఞుఁడు.

122. ఇజ్-హమ్మత్-తాఇఫతాని-మిన్‌కుమ్-అన్‌తఫ్‌షలా-వల్లాహు-వలియ్యుహుమా-వ-అలల్లాహి-ఫల్-యత-వక్కలిల్-ముమినూన్. 123. వలఖద్-నసరకుముల్లాహు-బిబద్రిన్-వఅన్తుమ్-అజిల్లతున్-ఫత్తఖుల్లాహ-ల-అల్ల కుమ్-తష్ కురూన్. 124. ఇజ్తఖూలు-లిల్-ముమినీన-అలన్ యక్ ఫియకుమ్-అన్-యుమిద్దకుమ్-రబ్బుకుమ్-బి-సలాసతి-ఆలాఫిమ్-మినల్-మలాఇకతి-మున్-జిలీన్. 125. బలా-ఇన్-తస్‌బిరూ-వతత్తఖూ-వ-యాతూకుమ్-మిన్ ఫౌరిహిమ్-హాజా-యుమ్-దిద్-కుమ్-రబ్బుకుమ్ బి-ఖమ్సతి-ఆలాఫిమ్-మినల్-మలా-ఇకతి-ముసవ్విమీన్. 126. వమా-జఅలహుల్లాహు-ఇల్లా-బుష్-రా-లకుమ్-వలి-తత్-మఇన్న-ఖులూ-బుకుమ్-బిహీ-వమన్-నస్‌రు-ఇల్లా-మిన్-ఇన్-దిల్లా-హిల్-అజీజిల్-హకీమ్. 127. లి-యఖ్‌తఅ-తరఫమ్-మినల్ల-జీన-కఫరూ-ఔ-యక్-బితహుమ్-ఫయన్-ఖలిబూ-ఖాఇబీన్. 128. లైస-లక-మినల్-అమ్రి-షైఉన్-ఔ-యతూబ-అలైహిమ్-ఔ-యుతఅజ్-జిబహుమ్-ఫ-ఇన్న-హుమ్-జాలిమూన్. 129. వలిల్లాహి-మాఫిస్-సమావాతి-వమాఫిల్-అర్‌జి-యగ్-ఫిరు-లిమన్-యషాఉ-వ-యు-అజ్-జిబు-మన్-యషాఉ-వల్లాహు-గఫూరుర్-రహీమ్. 130. యా-అయ్యు-హల్లజీన-అమనూ-లా-తా కులుర్-రిబా-అజ్-ఆఫ వ్-ముజా-అఫ తన్-వత్తఖుల్లాహ-లఅల్లకుమ్-తుఫ్‌లిహూన్. 131. వత్తఖున్-నారల్లతీ-ఉ-ఇద్దత్-లిల్-కాఫిరీన్. 132. వఅతీఉల్లాహ-వర్-రసూల-లఅల్లకుమ్-తుర్-హమూన్.



122. మీలోని రెండు తెగల వారు ధైర్యము వీడుటకు సిద్ధమైనపుడు దేవుఁడు వారికి సహాయుఁడై యుండెను. ముసల్మానులు దేవునిపైననే యాధారపడి యుండవలెను. 23. బదరు యుద్ధమందు, మీరు బలహీనులుగా నున్నపుడు మీకు దేవుఁడు తోడుపడెను. కావున మీరు కృతజ్ఞత చూపుటకై దేవునికి భయపడుఁడు. 124. అప్పుడు నీవు ముల్మానులతో "మీ ప్రభువు ఆకాశమునుండి మూఁడువేలమంది దేవదూతలను పంపి మీకు తోడుపడిన చాలదా?' ' అని చెప్పుచుంటివి. 125. నిశ్చయముగా మీరు సహనము వహించి, భయభక్తులు గలిగియుండినచో, శత్రువు వచ్చి ఆకస్మికముగా మీపై పడినచో చిహ్నములుగల ఐదువేలమంది దేవదూతలను మీప్రభువు పంపి మీకు తోడుపడును. 126. దేవుఁడు, దానివలన మీకు సంతోషమును, మీ మనస్సులకు శాంతియును గలుగుటకు దానిని నియమించెను. సర్వశక్తుఁడును, సర్వజ్ఞుఁడును అగు దేవుని వలననే జయము లభించును. 127. అవిశ్వాసులైన వారిలో కొందఱిని నశింపఁచేయుటకును, లేక వారిని లోఁబఱచుకొనుటకును, అట్లు చేసెను. మరల వారు అపజయము పొంది మరలిపోవుదురు. 128. ఈ విషయమందు నీకేమియు అధికారము లేదు. దేవుఁడు వారిని క్షమించును. లేక వారిని శిక్షించును. ఎందుకన వారు చాల అన్యాయము చేయుచున్నారు. 129. ఆకాశములలోను, భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే, తాను కోరిన వారిని క్షమించును. తాను కోరిన వారిని శిక్షించును. దేవుఁడు క్షమించువాఁడు దయాళువు. 130. ఓ విశ్వాసులారా! వడ్డి రెండింతలుగ పుచ్చుకొనకుఁడు. మీరు రక్షణపొందుటకై దేవునికి భయపడుఁడు. 131. అవిశ్వాసుల కొఱకు సిద్ధ పఱచియున్న నరకాగ్నినుండి తప్పించికొనుఁడు. 132. మీరు అనుగ్రహింపఁబడుటకై దేవునికిని ప్రవక్తకును విధేయులుకండు.

133. వ-సారిఉూ-ఇలా-మగ్-ఫిరతిమ్-మిర్-రబ్బికుమ్-వజన్నతిన్-తర్‌జు-హన్-నమావాతు-వల్-అర్‌జు-ఉఇద్దత్-లిల్-ముత్తఖీన్. 134. అల్లజీన-యున్ ఫిఖూన-ఫిస్-సర్రాఇ-వజ్-జర్రాఇ-వల్-కాజిమీనల్-గైజవల్-తఫీన-తనిన్నాసి-వల్లాహు యుహిబ్బుల్ ముహ్-సినీన్. 135. వల్లజీన-ఇజా-ఫతలూ-ఫాహి-షతన్-ఔ-జలమూ-అన్ ఫుసహుమ్-జకరుల్లాహ-ఫస్తగ్ ఫరూ-లిజునూ బిహిమ్-వమన్-యగ్ ఫిరుజ్-జునూబ-ఇల్-లల్లాహు, వలమ్-యుసిర్రూ-తలా-మా-ఫతలూ-వహుమ్-యత్-లమూన్. 136. ఉలాఇక-జజాఉహుమ్-మగ్-ఫిరతుమ్-మిర్‌రబ్బిహిమ్-వజ-న్నాతున్-తజ్రీ మిన్-తహ్-తిహల్-అన్‌హారు-ఖాలిదీన-ఫీహా-వ-నిత్-మ-అజ్రుల్-ఆమిలీన్. 137. ఖద్ఖలత్-మిన్-ఖబ్-లికుమ్-సుననున్-ఫసీరూ-ఫిల్-అర్‌జి-ఫన్-జురూ-కైఫ-కాన-ఆఖిబతుల్-ముకజ్జిబీన్. 138. హాజా-బయానుల్-లిన్నాసి-వహుదన్-వమౌ-ఇజతుల్-లిల్-ముత్తఖీన్. 139. వలా-తహినూ-వలాతహజనూ-వఅన్తుముల్-అత్‌లౌన-ఇన్-కున్-తుమ్-మూమినీన్. 140. ఇన్-యమ్-సస్‌కుమ్-ఖర్‌హున్-ఫఖద్-మస్సల్-ఖౌమ-ఖర్ హుమ్-మిస్ లుహా-వతిల్-కల్-అయ్యాము-నుదా-విలుహా-బైనన్నాసి-వలియత్-లమల్లాహుల్లజీన-ఆమనూ-వయత్-తఖిజే-మిన్ కుమ్-షుహదాఅ-వల్లాహు-లాయుహిబ్బుజ్-జాలిమీన్.



133. మీ ప్రభువు నుండి మన్నింపు పొందుటకును భూమ్యాకాశములంత వెడల్పుగల స్వర్గమును పొందుటకును పరుగెత్తుఁడు. స్వర్గము భక్తుల కొఱకు సిద్ధము చేయఁబడినది. 134. ఆ భక్తులు, సౌఖ్యకాలమందును కష్టకాలమందును ఖర్చుచేయువారు, కోపమును అణఁచుకొనువారు. ప్రజలను క్షమించువారు. దేవుఁడు సత్కార్యములు చేయువారిని ప్రేమించును. 135. తామేదైన పాపకార్యము లేదా తమ యాత్మలకు అన్యాయము చేసికొన్నచో దేవుని స్మరించి తమ పాపములకు క్షమాపణవేఁడుకొందురు. దేవుఁడు తప్ప ఎవఁడు పాపములను క్షమించువాఁడు గలఁడు? వారు తాము చేసిన పాపకార్యములకై హఠము సాధింపరు. (అది) వారికి తెలసియేయున్నది. 136. వారికి తమ ప్రభువు నుండి మన్నింపును కాలువలు ప్రవహించు స్వర్గవనములును ప్రతి ఫలములు గఁగలవు. అందు వారు సదాయుందురు. సత్కార్యములు చేయువారికి అందుగలుగు ఫలితము చాలమంచిది. 137. మీకు పూర్వము అనేక విషయములు సంభవించి యున్నవి. కావున భూసంచారము చేసిచూడుఁడు. తిరస్కరించిన వారిగతి యేమాయెనో. 138. ఇది ప్రజల కొఱకు వివరింపఁబడి యున్నది. భయభక్తులు గలవారికి సన్మార్గమును బోధయునున్నవి. 139. మీరు ధైర్యము వీడకుఁడు. దుఃఖపడకుఁడు. మీరు సంపూర్ణ విశ్వాసులుగా నున్నచో మీరే అధికులగుదురు. 140. మీకు గాయము తగిలినట్లు వారికిని తగిలియున్నది. మేము ఈ దినములు ప్రజలయందు మార్చుచుందుము, దేవుఁడు మీలో నిజమైన విశ్వాసులను వేఱుపఱచుటకును మీలో కొందఱిని షహీదులుగాఁ జేయుటకును అట్లు చేసెను. దేవుఁడు అన్యాయస్థులను ప్రేమింపఁడు.

141. వలి-యుమహ్హి హిసల్లాహుల్-లజీన-ఆమనూ-వ-యమ్‌హఖల్ - కాఫిరీన్, 142. అమ్-హసిబ్-తుమ్-అన్-తద్-ఖులుల్-జన్నత వలమ్మా-యత్-లమిల్లాహు-ల్లజీన-జాహదూ-మిన్‌కుమ్-వయత్-లమస్-సాబిరీన్. 143. వలఖద్-కున్ తుమ్-తమన్-నౌనల్-మౌత-మిన్‌ఖబ్లి-అన్-తల్-ఖూహు-ఫఖద్-రఐ-తు-మూహు-వఅన్-తుమ్-తన్ జురూన్. 144. వమా-ముహమ్మదున్-ఇల్లా-రసూలున్-ఖద్ ఖలత్-మిన్-ఖబ్లిహిర్-రుసులు-అఫఇమ్-మాత-ఔ-ఖుతిలన్-ఖలబ్‌తుమ్-తలా-అత్-ఖూబికుమ్-వమన్-యన్-ఖలిబ్-తలా-తఖిబైహి-ఫలన్-యజుర్రుల్లాహ-షైఅన్-వస-యజ్-జిల్లాహుష్-షాకిరీన్. 145. వమా-కాన-లినఫ్సిన్-అన్-తమూత-ఇల్లా-బి-ఇజ్-నిల్లాహి కితాబమ్-ముఅజ్జలన్-వమన్-యురిద్-సవాబద్-దున్యా-నూ-తిహీమిన్‌హా-వమన్-యురిద్-సవాబల్-ఆఖిరతి-నూతిహీ-మిన్‌హా వస-నజ్-జీష్-షాకిరీన్. 146. వక-అయ్యిమ్-మిన్-నబియ్యిన్-ఖాతల-మతహూ-రిబ్బీయ్యూన-కసీరున్-ఫమా-వహనూ-లిమా-అసాబహుమ్-ఫీసబీ-లిల్లాహి-వమా-జఉపూ-వమస్-తకానూ-వల్లాహు యుహిబ్-బుస్ సాబిరీన్. 147. వమాకాన-ఖౌలహుమ్-ఇల్లా-అన్‌ఖాలూ-రబ్బనగ్-ఫిర్-లనా-జునూబనా-వఇస్రాఫనా-ఫీ-అమ్రినా-వసబ్బిత్-అఖ్-దామనా-వన్ సుర్‌నా-తలల్-ఖౌమిల్-కాఫిరీన్.



141. ముసల్మానులను పరిశుద్ధులుగా జేయుటకును. అవిశ్వాసులను తుడిచి వేయుటకును చేసెను. 142. ఏమి మీరు స్వర్గములో (ఊరకయే) ప్రవేశింతుమని తలచితిరా! ఇంకను దేవుడు మీలో యుద్ధము చేసిన వారిని సహించి స్థిరముగా నున్నవారిని చూడలేదు. 143. మీరు చావును చూడక పూర్వము దానిని కోరుచుంటిరి. ఇక మీరు కన్నులార దానిని చూచికొంటిరి. 144. ముహమ్మదు ఒక ప్రవక్త మాత్రమే. ఆతనికి పూర్వము అనేక ప్రవక్తలు గడచి యున్నారు. ఆయన చనిపోయిన లేక వధింపబడిన మీరు వెనుకకు మరలి పోవుదురా! ఎవడు వెనుకకు మరలునో వాడు దేవునికి రవంతయు నష్టము చేయజాలడు. కృతజ్ఞత వహించినవారికి శీఘ్రముగానే దేవుడు (మంచి) ఫలమొసంగును. 145. దేవుని సెలవు లేనిదే ఎవడును చావడు. అది ఒక నియమిత కాలము వఱకు వ్రాయబడి యున్నది. ఎవరు ఇహలోక ఫలితము కోరుదురో వారికి దానినే యొసంగుదుము. ఎవరు పరలోక ఫలితమును కోరుదురో వారికి దాని నొసంగుదుము. కృతజ్ఞత చూపువారికి, శీఘ్రముగానే మంచి ఫలిత మొసంగుదుము. 146. అనేక ప్రవక్తల పక్షమున, అనేక భక్తులు అవిశ్వాసులతో యుద్ధము చేసియున్నారు. వారికి దేవుని మార్గమందు కష్టములు గలిగినను వారు ధైర్యము వీడలేదు. వారు బలహీనులును కాలేదు. లోబడను లేదు. దేవుడు సహనపరులను ప్రేమించును. 147. ఓ మా ప్రభువా! మా పాపములను, మా కార్యములలో మేము మితిమీఱి పోయిన దానిని క్షమింపుము. మా పాదములను స్థిరముగా నుంచుము. అవిశ్వాసులను జయించుటకు మాకు సహాయపడుము' అని మాత్రము వారు పలికిరి. పిదప దేవుడు వారికి ఇహలోకములో మంచి ఫలితమును పరలోకములో మంచి ఫలితము నొసంగెను. దేవుడు సత్కార్యములు చేయువారిని ప్రేమించును.

148. ఫ-ఆతా-హుముల్లాహు-సవాబద్-దున్యా-వహుస్న-సవాబిల్-ఆఖిరతి-వల్లాహు-యుహిబ్-బుల్-ముహ్‌సినీన్. 149. యా-అయ్యుహల్-లజీన-ఆమనూ-ఇన్-తుతీఉల్లజీన-కఫరూ-యురుద్దూ కుమ్-అలా-అఖ్‌బికుమ్-ఫతన్-ఖలిబూ-ఖాసిరీన్. 150. బలిల్లాహు-మౌలాకుమ్-వహువ-ఖైరున్-నాసిరీన్. 151. సనుల్ ఖీ-ఫీఖులూ-బిల్లజీన-కఫరుర్-రుఅ్-బ-బిమా - అష్‌రకూ-బిల్లాహి-మాలమ్-యునజ్జిల్-బిహీ-సుల్-తానన్-వమా-వాహుమున్నారు-వ-బీస-మస్-వ-జ్‌జాలిమీన్. 152. వలఖద్-నదఖ-కుముల్లాహు-వఅ్-దహూ-ఇజ్-తహుస్నూ-నహుమ్-బి-ఇజ్‌నిహీ-హత్తా-ఇజా-ఫషిల్‌తుమ్-వ-తనా-జఅ్‌తుమ్-ఫిల్-అమ్రి-వ-అసైతుమ్-మిమ్‌బఅ్‌ది-మా-అరాకుమ్ మా-తుహిబ్బూన్. మిన్-కుమ్-మన్-యురీదుద్ - దున్యా-వమిన్-కుమ్-మన్ - యురీదుల్-ఆఖిరత-సుమ్మ-సరఫకుమ్-అన్‌హుమ్-లియబ్‌త-లియకుమ్-వలఖద్-అఫా-అన్‌కుమ్-వల్లాహు-జూ-ఫజ్‌లిన్-అలల్-మూమినీన్. 153. ఇజ్-తుస్-ఇదూన-వలా-తల్-ఊన-అలా-అహదిన్-వర్-రసూలు-యద్-ఊకుమ్-ఫీ-ఉఖ్‌రాకుమ్-ఫ-అసాబకుమ్-గమ్మమ్-బి-గమ్మిల్ - లికైలా - తహ్‌జనూ- అలా- మాఫాతకుమ్-వలా-మా-అసాబ-కుమ్ - వల్లాహు - ఖబీరుమ్-బి- మా-తఅ్‌మలూన్.



148. ధైర్యసాహసములుగల భక్తులకు ఇహలోకములో జయము పరలోకములో మోక్షము దేవుఁడొసంగును. సత్కార్యములుచేసి దేవునికి విధేయులై యున్న వారిని దేవుఁడు ప్రేమించును. కావున ముసల్మానులు కూడ దేవునికి విధేయులై సత్కార్యములు చేసి ప్రీతి పడయుదురుగాక 149. ఓ ముసల్మానులారా! మీరు అవిశ్వాసుల మాటలను వినినచో వారు మిమ్ము వెనుకకు మరలింతురు. మీరు నష్టపడుదురు. 150. దేవుఁడే మీకు సహాయుఁడు. ఆతని సహాయమే చాల శ్రేష్ఠమైనది. 151. ఎట్టి ప్రమాణము లేనిదే దేవునికి సాటి కల్పించినందున ఇఁక అవిశ్వాసుల హృదయములలో భయము కల్పింతుము. వారి నివాసము నరకాగ్నియై యున్నది. అది దుర్మార్గుల చెడ్డ నివాస స్థానము. 152. దేవుఁడు మీకు చేసిన తన వాగ్దానమును సత్యపఱచెను. అప్పుడు మీరు దేవుని సెలవుచే అవిశ్వాసులను వధించుచుంటిరి. పిదప మీరే పిఱికితనము వహించి ఆజ్ఞ విషయమున వేర్వేఱుగా నైతిరి. మీకు ప్రియమైన దానిని మీకు చూపిన తర్వాత మీరు అవిధేయులైతిరి. మీలో కొందఱు ఇహమును కోరువారుండిరి. కొందఱు వరమును కోరువారుండిరి. మరల దేవుఁడు మిమ్ము పరీక్షించుటకై అవిశ్వాసుల యెదుట మీరు పాఱిపోవునట్లుగఁజేసెను. దేవుఁడు మిమ్ము క్షమించెను. దేవుఁడు విశ్వాసుల యెడ అనుగ్రహము గలవాఁడు. 153. అప్పుడు మీరు పాఱిపోవుచుంటిరి. వెనుకకు కూడ తిరిగి యెవరిని చూడక పోవుచుంటిరి. ప్రవక్త మీ వెనుక నుండి మిమ్ము పిలుచుచుండెను. మీచేతినుండి పోయిన దానిని గూర్చియు మీకుఁ గలిగిన నష్టమును గూర్చియు మీరు వ్యసన పడకుండుటకై మీకు దుఃఖమునకు బదులుగా సుఖమును దేవుఁడు గలిగించెను. మీరు చేయు పనులన్నియు దేవునికిఁ దెలియును.

154. సుమ్మ-అన్ జేల-తలైకుమ్-మిమ్‌బత్-దిల్-గమ్మి-అమ-నతన్-నుతసన్-యగ్‌షా-తన్ ఇఫతమ్-మిన్‌కుమ్-వతన్ ఇఫతున్-ఖద్-అ-హమ్‌మత్ హుమ్- అన్‌ఫు-సుహుమ్-యజున్నాన-బిల్లాహి-గైరల్-హఖ్‌ఖి-జన్నల్-జాహి-లియ్యతి-యఖూలూన-హల్-లనా-మినల్-అమ్రి-మిన్ షైఇన్-ఖుల్-ఇన్నల్-అమ్ర-కుల్లహూ-లిల్లాహి-యుఖ్‌ఫూన-ఫీఅన్‌ఫు-సిహిమ్-మాలా-యుబ్ దూన-లక-యఖూలూన-లౌ కాన-లనా-మినల్-అమ్రి-షైఉమ్-మా ఖుతిల్-నా-హాహునా-ఖుల్-లౌ కున్‌తుమ్-ఫీ బు యూతికుమ్-లబర-జల్ల-జీన-కుతిబ-తలైహిముల్-ఖత్‌లు-ఇలా-మజా-జిఇహిమ్-వలియబ్-తలి-యల్లాహు-మాఫీ-సుదూరికుమ్-వలి-యుమహ్‌హిస-మాఫీఖులూ-బికుమ్-వల్లాహు-తలీముమ్-బిజాతిస్-సుదూర్. 155. ఇన్నల్లజీన-తవల్‌లౌ-మిన్‌కుమ్-యౌమల్-తఖల్-జమ్‌తని-ఇన్నమస్-తజల్ల-హుముష్-షైతాను-బిబఅజి-మా-కసబూ-వల-ఖద్-తఫల్లాహు-తన్‌హుమ్-ఇన్నల్లాహ-గఫూరున్-హలీమ్. 156. యా-అయ్యుహల్ల-జీన-ఆమనూ-లాతకూనూ-కల్లజీన-కఫరూ వఖాలూ-లి-ఇఖ్‌వానిహిమ్-ఇజా-జరబూ-ఫిల్-అర్ జి-ఔ-కానూ-గుజ్‌జల్-లౌకానూ-ఇన్‌దనా-మామాతూ-వమా-ఖుతిలూ-లియజ్-అలల్లాహు-జాలిక-హస్‌రతన్-ఫీ-ఖులూబిహిమ్-వల్లాహు-యుహ్‌యీ-వ-యుమీతు-వల్లాహు-బిమా-తత్-మలూన-బసీర్. 157. వలఇన్-ఖుతిల్‌తుమ్-ఫీ-సబీలిల్లాహి-ఔ-ముత్తుమ్-లమగ్-ఫిరతుమ్-మినల్లాహి-వరహ్‌మతున్-ఖైరుమ్-మిమ్మా-యజ్-మఉన్.


لن تنالوا ٤ ٧١ ال عمرن ٣

ثُمَّ أَنزَلَ عَلَيْكُم مِّن بَعْدِ الْغَمِّ أَمَنَةً نُّعَاسًا يَغْشَىٰ طَائِفَةً
مِّنكُمْ وَطَائِفَةٌ قَدْ أَهَمَّتْهُمْ أَنفُسُهُمْ يَظُنُّونَ بِاللَّهِ غَيْرَ الْحَقِّ
ظَنَّ الْجَاهِلِيَّةِ يَقُولُونَ هَل لَّنَا مِنَ الْأَمْرِ مِن شَيْءٍ قُلْ إِنَّ
الْأَمْرَ كُلَّهُ لِلَّهِ يُخْفُونَ فِي أَنفُسِهِم مَّا لَا يُبْدُونَ لَكَ يَقُولُونَ
لَوْ كَانَ لَنَا مِنَ الْأَمْرِ شَيْءٌ مَّا قُتِلْنَا هَاهُنَا قُل لَّوْ كُنتُمْ فِي بُيُوتِكُمْ
لَبَرَزَ الَّذِينَ كُتِبَ عَلَيْهِمُ الْقَتْلُ إِلَىٰ مَضَاجِعِهِمْ وَلِيَبْتَلِيَ
اللَّهُ مَا فِي صُدُورِكُمْ وَلِيُمَحِّصَ مَا فِي قُلُوبِكُمْ وَاللَّهُ عَلِيمٌ
بِذَاتِ الصُّدُورِ ﴿١٥٤﴾ إِنَّ الَّذِينَ تَوَلَّوْا مِنكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ ع
إِنَّمَا اسْتَزَلَّهُمُ الشَّيْطَانُ بِبَعْضِ مَا كَسَبُوا وَلَقَدْ عَفَا اللَّهُ
عَنْهُمْ إِنَّ اللَّهَ غَفُورٌ حَلِيمٌ ﴿١٥٥﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَكُونُوا
كَالَّذِينَ كَفَرُوا وَقَالُوا لِإِخْوَانِهِمْ إِذَا ضَرَبُوا فِي الْأَرْضِ
أَوْ كَانُوا غُزًّى لَّوْ كَانُوا عِندَنَا مَا مَاتُوا وَمَا قُتِلُوا لِيَجْعَلَ
اللَّهُ ذَٰلِكَ حَسْرَةً فِي قُلُوبِهِمْ وَاللَّهُ يُحْيِي وَيُمِيتُ وَ
اللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿١٥٦﴾ وَلَئِن قُتِلْتُمْ فِي سَبِيلِ اللَّهِ
أَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرَحْمَةٌ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ﴿١٥٧﴾

منزل ١

154. మరల దేవుఁడు దుఃఖమునకు పిదప శాంతికరమగు తూఁగును మీకుఁ గలిగించెను. అది మీలోకొందఱిని క్రమ్ముకొనెను. కొందఱు తమ యాత్మలను గూర్చి విచారపడుచుండిరి. వారు దేవునిఁగూర్చి పామరులవంటి తప్పు టూహలు చేయుచుండిరి. మాకేమైన అధికారమున్నదా? అని పలుకుచుండిరి, సర్వాధికారము దేవునిదే అని ఓ ప్రవక్తా! పలుకుము. వారు నీ యెదుట వెలిపుచ్చని విషయమును తమ హృదయములలో దాఁచుకొనుచున్నారు. కొద్ది అధికారమైనను మాకున్నచో మేమిచ్చట వధింపఁబడియుండమని చెప్పుచున్నారు. మీరు మీ యిండ్లలోనున్నను ఎవరు వధింపఁబడవలెనని వ్రాయఁబడియున్నదో, వారు తప్పక తమతమ వధ్యస్థానములకు బయలు దేఱివత్తురు. అని ఓ ప్రవక్తా! పలుకుము. దేవుఁడు మీ హృదయములలో నున్న దానిని పరీక్షించుటకును మీ మనస్సులను పరిశుద్ధముగాఁ జేయుటకును నీట్లు చేసెను. దేవుడు హృదయములలోని రహస్యముల నెఱుంగువాఁడు. 155. రెండు సైన్యములు కలిసిన దినమున మీలో వీఁపుచూపి పాఱిపోయినవారు గావించియున్న పాపమునుబట్టి సైతాను వారిని జార్చెను. దేవుఁడు నిశ్చయముగా క్షమించువాఁడు క్షమగల వాఁడు. 156. ఓ ముసల్మానులారా! అవిశ్వాసులు తమ సోదరులఁ గూర్చి వారు భూమిమీఁద ప్రయాణము చేయునపుడును లేక యుద్ధములో నున్నప్పుడును తమయొద్దనే యుండినచో మృతినొందక యుందురు అనియు వధింపఁబడక యుందురనియు చెప్పుదురు. అట్టి అవిశ్వాసులవలె మీరు కాకుండుఁడు. దేవుఁడు వారి హృదయములకు ఇది వ్యసన కరమగునదిగాఁజేయుటకు అట్లువారు పలుకుదురు. దేవుఁడే ప్రాణ మొసంగువాఁడు, చంపువాఁడు. మీరు చేయునది యంతయు దేవుఁడు చూచుచున్నాఁడు. 157. మీరు దేవుని మార్గమందు వధింపఁబడిన లేక చనిపోయిన దేవుని మన్నింపును అనుగ్రహమును వారు సేకరించు దానికంటెను మీకు శ్రేష్ఠములైనవి.

158. వల-ఇమ్-ముత్తుమ్-ఔ-ఖుతిల్‌తుమ్-ల-ఇలల్లాహి-తుహ్‌షరూన్. 159. ఫబిమా-రహ్మతిమ్-మినల్లాహి-లిన్‌త-లహుమ్-వలౌ-కున్‌త-ఫజ్‌జన్-గలీజల్-ఖల్‌బి-లన్-ఫజ్‌జూ-మిన్-హౌలిక-ఫ-త్-పు-అన్‌హుమ్-వస్‌తగ్-ఫిర్-లహుమ్-వషా-విర్‌హుమ్‌ఫిల్-అమ్రి-ఫఇజా-తజమ్‌త-ఫత-వక్‌కల్-తలల్లాహి-ఇన్నల్లాహ-యుహిబ్బుల్ ముతవక్కిలీన్ 160. ఇన్ యన్ సుర్‌కు-ముల్లాహు ఫలా-గాలిబ-లకుమ్ - వఇన్-యఖ్ - జుల్-కుమ్-ఫమన్-జల్లజీ-యన్-సురు కుమ్-మిమ్-బత్-దిహీ-వ-తలల్లాహి-యత-వక్కలిల్-మూమినూన్. 161. వమా - కాన-లి-నబియ్యిన్ -అన్‌యగుల్ల వమన్-యగ్‌లుల్ -యాతి-బిమాగల్ల - యౌమల్-ఖియామతి-సుమ్మ-తువఫ్-ఫా-కుల్లు-నఫ్‌సిమ్-మా-కనబత్-వహుమ్-లా-యుజ్-లమూన్. 162. అఫమనిత్-తబతే-రిజ్ వానల్లాహి-కమమ్ బాఅ-బి-స-ఖతిమ్-మినల్లాహి-వమా-వాహు-జహన్నము-వబీ-సల్-మసీర్. 163. హుమ్-దరజా-తున్-ఇన్‌దల్లాహి-వల్లాహు-బసీరుమ్-బిమా-యత్-మలూన్. 164. లఖద్-మన్నల్లాహు-తలల్-మూమినీన-ఇజ్-బతస-ఫీహిమ్-రసూలమ్-మిన్-అన్ ఫుసి హిమ్-యత్లూ-తలైహిమ్-ఆయాతిహీ - వ- యుజక్కీహిమ్-వయు-తల్లిము-హుముల్-కితాబ-వల్ హిక్మత-వఇన్-కానూ-మిన్-ఖబ్లు-లఫీ-జలాలిమ్-ముబీన్. 165. అవలమ్మా అసాబత్ కుమ్-ముసీబతున్-ఖద్-అసేబ్‌తుమ్-మిస్‌లైహా-ఖుల్‌తుమ్-అన్నా-హాజా-ఖుల్-హువ-మిన్-ఇన్‌ది-అన్ ఫుసికుమ్-ఇన్నల్లాహ-అలా-కుల్లి-షైఇన్-ఖదీర్.



158. మీరు చనిపోయిన లేదా చంపఁబడిన నిశ్చయముగా మీరందఱు దేవునియొద్దకే రప్పింపబడుదురు. 159. ఆ పిదప దేవుని యనుగ్రహమువలననే వారి విషయమున నీవు మృదుమనస్కుఁడవైతివి. నీవు దుర్గుణుఁడవును కఠిన హృదయుఁడవును అయి యుండినచో వారు నీయొద్దనుండి పాఱిపోయి యుందురు. కావున నీవు వారిని క్షమింపుము. వారికొఱకు (దేవుని) క్షమాపణవేఁడుము. కార్యములలో వారి అభిప్రాయము తీసికొనుచుండుము. ఆ పిదప నీవు కార్యమునకు సిద్ధమైనపుడు దేవునిపై ఆధారపడుము. నిశ్చయముగా దేవుఁడు (తనపై) ఆధారపడువారిని ప్రేమించును. 160. దేవుఁడు మీకు సహాయపడినచో ఎవరును మిమ్మొదుర్కొని జయము పొందఁజాలరు దేవుఁడు మీకు సహాయపడనిచో మఱి యెవరు మీకు సహాయపడఁగలవారు? కావున ముసల్మానులు దేవునిపైననే ఆధారపడియుండవలెను. 161. ప్రవక్త ఎన్నఁటికిని దాఁచిపెట్టఁడు. ఎవరు దాఁచి పెట్టుదురో వారు తాము చేసిన ద్రోహమును తీర్పుదినమున తీసికొని వచ్చెదరు. మరల ప్రతి మనుజుఁడును తాను సంపాదించిన దాని ఫలితము పూర్తిగా పొందును. వారి కెట్టి అన్యాయమును గలుగదు. 162. ఏమి దేవుని యిష్టమును అనుసరించినవాఁడు, దేవుని కోపమునకు పాత్రుఁడై నరకనివాసము పొందువానికి సమానుఁడగునా! ఆ నరక నివాసి పోవు స్థలము చాల చెడ్డది. 163. దేవునియొద్ద వీరిపదవులు వేర్వేఱుగాఁగలవు. దేవుఁడు వారు చేయునది చూచుచున్నాఁడు. 164. దేవుఁడు వారిలో నుండియే తన వాక్యములు చదివి వినిపించునట్టియు, వారిని పవిత్రులుగాఁ జేయునట్టియు, వారికి గ్రంథమును తత్త్వమును నేర్పునట్టియు ప్రవక్తను వారియొద్దకు పంపి విశ్వాసులకు ఉపకారముచేసెను. వారు అంతకు ముందు స్పష్టమైన దుర్మార్గములో పడియుండిరి. 165. ఏమి మీకొక కష్టము గలిగినపుడు, మీరు రెండింతలు వారికిఁగలిగించి యుండియు ఇది ఎచ్చట నుండి వచ్చెనని పలుకుదురా? ఆ కష్టము మీవలననే గలిగినది అని ఓ ప్రవక్తా! పలుకుము. నిశ్చయముగా దేవుఁడు సర్వశక్తుఁడు.

166. వమా-అసాబకుమ్-యౌమల్-తఖల్-జమ్‌ఆని-ఫ-బి-ఇజ్-నిల్లాహి-వలి-యత్-లమల్-మూమినీన్. 167. వ-లి-యత్-లమల్ల జీన-నాఫఖూ-వఖీల-లహుమ్-తాతలౌ-ఖతిలూ-ఫీ-సబీలిల్లాహి-అవిద్-ఫఉ-ఖాలూ-లౌ-న-త్-లము-ఖితాలన్-లత్-తబత్-నాకుమ్, హుమ్-లిల్-కుఫ్రి-యౌ-మఇజిన్-అఖ్రబు-మిన్-హుమ్-లిల్-ఈమాని-యఖూలూన-బి-అఫ్వాహి-హిమ్-మా-లైస-ఫీ-ఖులూబిహిమ్-వల్లాహు-అత్-లము-బిమా-యక్‌తుమూన్. 168. అల్లజీన-ఖాలూ-లిఇఖ్-వానిహిమ్-వఖదూ-లౌ-అతాఉనా-మాఖుతిలూ-ఖుల్-ఫద్‌రఉ-తన్-అన్-ఫుసికుముల్-మౌత-ఇన్‌కున్‌తుమ్-సాదిఖీన్. 169. వలా-తహ్-న-బన్నల్లజీన-ఖుతిలూ-ఫీ-నబీ-లిల్లాహి-అమ్వాతన్-బల్-అహ్-యాఉన్-ఇన్‌ద-రబ్బిహిమ్-యుర్‌జఖూన్. 170. ఫరిహీన-బిమా-ఆతా-హుముల్లాహు-మిన్-ఫజ్‌లిహీ-వయస్‌తబ్-షిరూన-బిల్లజీన-లమ్-యల్-హఖూ-బిహిమ్-మిన్-ఖల్ఫిహిమ్-అల్లా-ఖౌఫున్-అలైహిమ్-వలాహుమ్-యహ్‌జనూన్. 171. యస్‌తబ్‌షి-రూన-బినిత్-మతిమ్-మినల్లాహి-వఫజ్‌లిన్-వ-అన్నల్లాహ-లాయుజీఉ-అజ్రల్-మూమినీన్. 172. అల్లజీ-నస్‌తజాబూ-లిల్లాహి-వర్-రసూలి-మిమ్-బత్-ది మా-అసాబహుముల్-ఖర్‌హు-లిల్లజీన-అహ్‌సనూ-మిన్-హుమ్-వత్తఖౌ-అజ్రున్-అజీమ్. 173. అల్లజీన-ఖాల-లహుమున్నాసు-ఇన్ నన్నాస-ఖద్ జమఉ-లకుమ్ - ఫఖ్‌షౌహుమ్-ఫజాదహుమ్-ఈమానన్-వఖాలూ-హస్-బునల్లాహు-వ-ని త్‌మల్-వకీల్.



166. రెండు సైన్యములు కలిసిన దినమున మీకు కలిగిన కష్టము దేవుని సెలవువలననే గలిగెను. విశ్వాసులును వంచకులును స్పష్టపడుటకు అట్లు చేసెను. 167. "మీరు రండు. దేవునిమార్గమందు యుద్ధము చేయుఁడు. లేక శత్రువులను పాఱద్రోలుఁడు" అని చెప్పఁగా మాకు యుద్ధము తెలిసినచో నిశ్చయముగా మీ వెంట వచ్చియుందుము అని వారు చెప్పిరి. వారు ఆ దినమున విశ్వాసమున కంటె అవిశ్వాసమునకు సమీపమున నుండిరి. వారి హృదయములలో లేనిదానిని నోటితో పలుకుచున్నారు. వారు దాఁచునది దేవునికి బాగుగాఁదెలియును. 168. వారు తమ యిండ్లలో కూర్చుండియుండి, తమ సహోదరులు తమ మాట విని యుండినచో వధింపఁబడియుండరు గదా యని పలుకసాగిరి. మీరు సత్యవంతులైనచో మీరు చావునుండి తప్పించికొనుఁడని ఓ ప్రవక్తా! పలుకుము. 169, 170. దేవుని మార్గమందు వధింపఁబడినవారిని మృతులని తలంపవలదు. వారు తమ ప్రభువునొద్ద సజీవులుగా నుండి, ఆహారము పొందుచున్నారు. వారు తమకు దేవుఁడు తన యనుగ్రహమువలన నొసంగినదానితో సంతసించుచున్నారు. ఎవరు ఇంకను వచ్చి వారిని చేరకయున్నారో వారినిఁగూర్చి ఎట్టి భయముగాని దుఃఖముగాని లేదని వారు సంతోషపడుచున్నారు. 171. వారు దేవుఁడొసంగిన పుణ్యఫలితములకును, దేవుని యనుగ్రహమునకును, విశ్వాసుల కర్మఫలితమును దేవుఁడు వృథ పఱుపఁడు అనువిషయమునకును సంతోషించుచున్నారు. 172. ఎవరు తమకు గాయములుతగిలిన పిదపను దేవుని యొక్కయు ప్రవక్తయొక్కయు ఆజ్ఞలను శిరసావహించి సత్కార్యములు చేసి భయభక్తులు గలిగియున్నారో వారికి గొప్ప పుణ్యఫలితమున్నది. 173. ప్రజలు "మక్కావారు మిమ్ము మార్కొనుటకు కూడియున్నారు. కావున మీరు వారికి భయపడుఁడ"ని వారి (ముసల్మానుల)తో చెప్పఁగా వారి విశ్వాసము హెచ్చి "మాకు దేవుఁడు చాలును, ఆతఁడు బాగుగా కార్యము నెఱవేర్చువాఁడు" అని పలికిరి.

174. ఫన్ ఖలబూ-బినిత్తి-మతిమ్-మినల్లాహి-వ-ఫజ్‌లిల్-లమ్-యమ్-సన్‌హుమ్-సూఉన్ వత్తబఉ- రిజ్‌వానల్లాహి-వల్లాహు-జూ-ఫజ్‌లిన్ - తజీమ్. 175. ఇన్నమా-జాలికుముష్-షైతాను-యుఖవ్విపు-ఔలియా-అహూ-ఫలాతఖా-ఫూహుమ్-వఖాఫూనీ-ఇన్‌కున్‌తుమ్-మూమినీన్. 176. వలాయహ్ జున్-కల్లజీన-యుసారిఉన-ఫిల్-కుఫ్రి-ఇన్నహుమ్-లన్-యజుర్రు ల్లాహ-షైఅన్-యురీదుల్లాహు-అల్లా-యజ్ తల-లహుమ్-హజ్ జన్-ఫిల్-ఆఖిరతి-వలహుమ్-తజాబున్-తజీమ్. 177. ఇన్నల్లజీ-నష్-తరఉల్-కుఫ్-బిల్ ఈమాని-లన్-యజుర్రుల్లాహ-షైఅన్-వలహుమ్-తజాబున్-అలీమ్. 178. వలా-యహ్‌సబన్నల్‌లజీన-కఫరూ-అన్నమా-నుమ్లి-లహుమ్-ఖైరుల్-లిఅన్-ఫుసిహిమ్-ఇన్నమా-నుమ్లీ-లహుమ్-లియజ్-దాదూ-ఇస్‌మన్-వలహుమ్-తజాబుమ్-ముహీన్. 179. మా-కానల్లాహు-లియజరల్-మూమినీన-అల్లా-మాఅన్‌తుమ్-అలైహి-హత్తా-యమీజల్-ఖబీస-మినత్-తయ్యిబి-వమా-కానల్లాహు-లియుత్-లితకుమ్-తలల్-గైబి-వలాకిన్నల్లాహ-యజ్ తబీ-మిర్-రుసులిహీ-మన్-యషాఉ-ఫ ఆమినూ-బిల్లాహి-వరుసులిహీ-వఇన్-తూమినూ-వతత్తఖూ-ఫలకుమ్-అజ్రున్-అజీమ్. 180. వలాయహ్-న-బన్నల్లజీన-యబ్-ఖలూన-బిమా-ఆతాహు-ముల్లాహు-మిన్-ఫజ్‌లిహీ-హువ-ఖైరల్-లహుమ్. బల్-హువ-షర్రుల్-లహుమ్. సయుతవ్వ-ఖూన-మా-బఖిలూ-బిహీ-యౌమల్-ఖియామతి-వ-లిల్లాహి-మీరాసుస్-సమావాతి-వల్ అర్‌జి-వల్లాహు-బిమా-తత్-మలూన-ఖబీర్.



174. ఆ పిదప ముసల్మానులు దేవుని నుండి మేలును అనుగ్రహమును పొంది, ఎట్టి కీడుపొందక తిరిగివచ్చిరి. వారు దేవుని యిష్టము ననుసరించిరి. దేవుఁడు చాల అనుగ్రహము గలవాఁడు. 175. అట్లు పలుకువాఁడు సైతాను మాత్రము. అతఁడు తన స్నేహితులను గూర్చి మీకు భయమ్ము గలిగించుచున్నాఁడు. కావున మీరు వారికి భయపడకుఁడు. విశ్వాసులైనచో నాకే భయపడుఁడు. 176. అవిశ్వాసము వైపు పరుగెత్తువారినిఁగూర్చి నీవు చింతింపవలదు. వారు దేవునికి రవంతయు నష్టము గలిగింపఁజాలరు. దేవుఁడు వారికి పరలోకమందెట్టి భాగమొసంగుటకు ఇష్టపడలేదు. వారికి ఘోరబాధ గలదు. 177. ఎవరు విశ్వాసమునకు బదులుగా అవిశ్వాసము స్వీకరింతురో వారు దేవునికెట్టినష్టము చేయఁజాలరు. వారికి దుఃఖకరమైన బాధయున్నది. 178. అవిశ్వాసులైనవారు, మేము ఒసంగు వ్యవధి తమకు మేలని తలంపరాదు, వారు తమ పాపములను వృద్ధి చేసికొనుటకు వారికి వ్యవధి నొసంగుచున్నాము. వారికి అవమానకరమగు నరకబాధయున్నది. 179. పవిత్రులను అపవిత్రులను దేవుఁడు వేఱుపఱచక ఇపుడుండు స్థితిలోనే ముల్మానులను వదలిపెట్టఁడు. దేవుఁడు మీకు అగోచర (గైబు) విషయములను దెలుపువాఁడుకాఁడు. కాని తన ప్రవక్తలలో తాను ఇష్టపడినవారిని ఏర్పఱచుకొనును. కావున మీరు దేవునిని ఆతని ప్రవక్తలను విశ్వసింపుఁడు, మీరు విశ్వసించి భయభక్తులు గలిగియుండినచో మీకు గొప్ప పుణ్యఫలితమున్నది. 180. దేవుఁడు అనుగ్రహించి యొసంగిన దానిలో లోభము వహించువారు తమ కది మేలని తలంపవలదు. అది వారికి చెఱుపే. దేనియందు వారు లోభమువహించిరో అది తీర్పుదినమందు వారి మెడలకు హారమగును. (తుదకు) ఆకాశమునకును భూమికిని దేవుఁడే వారసుఁడు. మీరు చేయునది దేవునికి దెలియును.

181. లఖద్-సమిఅల్లాహు-ఖౌలల్ల-జీన-ఖాలూ-ఇన్నల్లాహ-ఫఖీరున్-వనహ్ను-అగ్-నియాఉ-స-నక్తుబు-మాఖాలూ-వఖ్త్-లహుముల్-అంబియా-అ-బిగైరి-హఖ్ఖిన్-వ-నఖూలు-జూఖూ-తజబల్-హరీఖ్. 182. జాలిక-బిమా-ఖద్దమత్-ఐదీకుమ్ వ-అన్నల్లాహ-లైస-బిజల్లా-మిల్-లిల్-అబీద్. 183. అల్లజీన-ఖాలూ-ఇన్నల్లాహ-అహిద-ఇలైనా-అల్లా-నూమిన-లిరసూలిన్-హత్తా-యాతియనా-బి-ఖుర్బానిన్-తాకులు-హున్నారు-ఖుల్-ఖద్-జాఅకుమ్-రుసులుమ్-మిన్-ఖబ్లీ-బిల్-బయ్యినాతి-వబిల్లజీ-ఖుల్తుమ్-ఫ-లిమ-ఖతల్-తుమూహుమ్-ఇన్-కున్తుమ్-సాదిఖీన్, 184. ఫఇన్-కజ్-జబూక-ఫఖద్-కుజ్-జిబ-రుసులుమ్-మిన్-ఖబ్ లిక-జాఉ-బిల్-బయ్యినాతి-వజ్జుబురి-వల్-కితాబిల్ మునీర్. 185. కుల్లు-నఫ్సిన్ జాఇ-ఖతుల్-మౌతి-వఇన్నమా-తువఫ్-ఫౌన-ఉజూరకుమ్-యౌమల్-ఖియామతి-ఫమన్-జుహ్-జిహ-తనిన్నారి-వ-ఉద్-ఖిలల్ జన్నత-ఫఖద్-ఫాజ-వమల్-హయాతుద్-దున్యా-ఇల్లా-మతా-ఉల్-గురూర్. 186. ల-తుబ్-లవున్న-ఫీ-అమ్వాలికుమ్-వ-అన్ఫుసి-కుమ్-వలతస్-మఉన్న-మినల్లజీన-ఊతుల్ కితాబ-మిన్-ఖబ్లికుమ్-వమినల్లజీన-అష్రకూ-అజెన్-కసీ-రన్-వఇన్-తస్బిరూ-వతత్తఖూ-ఫ ఇన్న-జాలిక-మిన్-అజ్మిల్-ఉమూర్.



181, 182. "దేవుఁడు బీదవాఁడు. మేము ధనవంతులము" అని చెప్పిన వారి మాటను నిశ్చయముగా దేవుఁడు వినెను. వారు పలికినదియు వారు అన్యాయముగ ప్రవక్తలను వధించినదియు మేము వ్రాయుదుము. "దహించు అగ్ని బాధను మీరు అనుభవింపుఁడు. ఇది మీరు మీ చేతులార ముందుగనే చేసికొన్న కర్మలకు ఫలితము. దేవుఁడు మానవులకు అన్యాయము చేయఁడు అని పలుకుదుము. 183. అగ్ని తిని వేయునట్టి ఖుర్బానీని మాయొద్దకుఁ దెచ్చునంతవఱకు ఏప్రవక్తయందును విశ్వాసముంచఁగూడదని దేవుఁడు మాకు సెలవిచ్చియున్నాఁడని పలికిన వారితో "నాకంటె పూర్వము వచ్చిన అనేకులు ప్రవక్తలు, అనేక సూచనలతోను మీరు చెప్పినదియును తీసికొని మీయొద్దకు వచ్చినపుడు, మీరు సత్యవంతులైనచో ఎందుకు వారిని చంపితిరి" అని ఓ ప్రవక్తా! పలుకుము. 184. ఆ పిదప వారు నిన్ను తిరస్కరించినచో నీకంటె పూర్వము సూచనలను, చిన్నగ్రంథములను, ప్రకాశమానమైన గ్రంథమును తీసికొని వచ్చిన ప్రవక్తలుకూడ తిరస్కరింపఁబడిరి. 185. ప్రతి ప్రాణియు చావు పొందవలసియున్నది. తీర్పుదినమందు మీకర్మల ఫలితము పూర్తిగా లభించును. కావున ఎవఁడు నరకాగ్ని నుండి తప్పింపఁబడి స్వర్గములో ప్రవేశపెట్టఁబడెనో వాఁడు జయము పొందెను. ఇహలోక జీవనము మోసపుచ్చునది మాత్రమే. 186. నిశ్చయముగా మీరు మీసొత్తులలోను మీయాత్మలలోను పరీక్షింపఁ బడుదురు. నిశ్చయముగా పూర్వగ్రంథములు గలవారి నుండియు, పెక్కు దైవారాధకులనుండియు, మీరు అనేక దూషణలు విందురు. మీరు ఓర్పువహించి భయభక్తులు గలిగి యుండినచో ఇవి ధైర్యముతో చేయఁదగినవే.

187. వ-ఇజ్-అఖజల్లాహు-మీసాఖల్లజీన-ఊతుల్-కితాబ-లతు-బయ్యినున్నహూ-లిన్నాసి-వలాతక్-తుమూనహూ-ఫనబజూహు-వరాఅ-జుహూరిహిమ్-వష్‌తరౌ-బిహీ-సమనన్-ఖలీలన్-ఫబీస-మాయష్‌తరూన్. 188. లాతహ్-సబన్నల్లజీన-యఫ్‌రహూన-బిమా-అతౌ-వ-యుహిబ్బూన-అన్-యుహ్‌మదూ-బిమా-లమ్-యఫ్‌అలూ-ఫలా-తహ్‌సబన్నహుమ్-బి-మఫా-జతిమ్-మినల్-అజాబి-వలహుమ్-అజాబున్-అలీమ్. 189. వలిల్లాహి-ముల్‌కుస్-సమావాతి-వల్ అర్‌జి-వల్లాహు-అలా -కుల్లి-షైఇన్-ఖదీర్. 190. ఇన్న-ఫీ-ఖల్ ఖీస్-సమా-వాతి-వల్-అర్-జి-వఖ్-తిలాఫిల్ - లైలి-వన్ నహారి-ల-ఆయాతిల్-లిఉలిల్-అల్-బాబ్. 191. అల్లజీన-యజ్-కురూనల్లాహ-ఖియామన్-వ-ఖుఊ-దన్-వ-తలా-జనూబిహిమ్-వయత-ఫక్క-రూన-ఫీఖల్‌ఖిన్-సమావాతి-వల్ అర్‌జి-రబ్బనా-మాఖలఖ్‌త-హాజా-బాతిలన్-సుబ్‌హానక-ఫఖినా-అజాబన్నార్. 192. రబ్బనా-ఇన్నక-మన్-తుద్-ఖిలిన్నార-ఫఖద్-అఖ్-జైత హూ-వమా-లిజ్ జాలిమీన-మిన్ అన్‌సార్. 193. రబ్బనా-ఇన్నన-నమిత్‌నా-మునాదియన్-యునాదీ-లిల్-ఈమాని-అన్-ఆమినూ-బి-రబ్బికుమ్-ఫ ఆమన్నా-రబ్బనా-ఫగ్‌ఫిర్‌లనా-జునూ-బనా-వకఫ్‌ఫిర్-తన్నా-సయ్యి-ఆతినా-వ-తవఫ్‌ఫనా-మతల్-అబ్రార్.


لن تنالوا ٤ آل عمران ٣ ٧٦

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ لَتُبَيِّنُنَّهُ
لِلنَّاسِ وَلَا تَكْتُمُونَهُ فَنَبَذُوهُ وَرَاءَ ظُهُورِهِمْ وَ
اشْتَرَوْا بِهِ ثَمَنًا قَلِيلًا ۖ فَبِئْسَ مَا يَشْتَرُونَ ﴿١٨٧﴾ لَا تَحْسَبَنَّ
الَّذِينَ يَفْرَحُونَ بِمَا أَتَوا وَّيُحِبُّونَ أَن يُحْمَدُوا بِمَا لَمْ
يَفْعَلُوا فَلَا تَحْسَبَنَّهُم بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۖ وَلَهُمْ
عَذَابٌ أَلِيمٌ ﴿١٨٨﴾ وَلِلَّهِ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۗ وَاللَّهُ
عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿١٨٩﴾ إِنَّ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ ع ١٩
وَاخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ لَآيَاتٍ لِّأُولِي الْأَلْبَابِ ﴿١٩٠﴾
الَّذِينَ يَذْكُرُونَ اللَّهَ قِيَامًا وَقُعُودًا وَعَلَىٰ جُنُوبِهِمْ
وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ رَبَّنَا مَا
خَلَقْتَ هَٰذَا بَاطِلًا ۚ سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ ﴿١٩١﴾
رَبَّنَا إِنَّكَ مَن تُدْخِلِ النَّارَ فَقَدْ أَخْزَيْتَهُ ۖ وَمَا لِلظَّالِمِينَ
مِنْ أَنصَارٍ ﴿١٩٢﴾ رَّبَّنَا إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُنَادِي
لِلْإِيمَانِ أَنْ آمِنُوا بِرَبِّكُمْ فَآمَنَّا ۚ رَبَّنَا فَاغْفِرْ لَنَا
ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّئَاتِنَا وَتَوَفَّنَا مَعَ الْأَبْرَارِ ﴿١٩٣﴾

منزل ١

187. దేవుఁడు గ్రంథముగలవారి నుండి మీరు గ్రంథమును ప్రజలకుఁదెలుపవలెను. దానిని దాఁచకూడదు అను నిబంధన (ఖరారు)ను పుచ్చుకొనెను. ఆ పిదప వారు ఆ నిబంధనను తమ వీఁపు వెనుక పాఱవేసి దానికి బదులుగా కొంత వెల పుచ్చుకొనిరి. వారు పుచ్చుకొనునది చాల చెడ్డది. 188. ఎవరు తాము చేసిన దానికి సంతోషపడుచు తాము చేయనిపనికై స్తోత్రములు కోరుదురో వారు శిక్షనుండి రక్షణపొందిరి అని ఓ ప్రవక్తా! నీవు తలంపకుము. వారికి బాధాకరమైన శిక్షయున్నది. 189. భూమ్యాకాశముల ప్రభుత్వము దేవునిదే. దేవుఁడు సర్వశక్తుఁడు. 190, 191. నిశ్చయముగా ఆకాశము యొక్కయు భూమి యొక్కయు సృష్టియందును, రేఁబవళ్లు వచ్చిపోవుటలోను నిలిచి, కూర్చుండి, తమ ప్రక్కలపై పరుండి దేవుని స్మరించుచుండు బుద్ధిమంతులకు సూచనలున్నవి. వారు భూమ్యాకాశముల సృష్టియందు యోచించుచున్నారు. వారు "ఓ మా ప్రభువా! నీవు ఈ సృష్టిని వ్యర్థముగా చేయలేదు. నీవు పరమ పవిత్రుఁడవు. కావున నరకాగ్ని బాధ నుండి మమ్ము రక్షింపుము. 192. ఓ మా ప్రభువా! నీవు ఎవనిని నరకాగ్నిలో పడవేయుదువో వానిని నీవు అవమానపఱచితివి. పాపులకు తోడుపడు వారెవరును లేరు. 193. ఓ మా ప్రభువా! విశ్వాసము వైపునకు పిలుచుచు మీ ప్రభువును విశ్వసింపుఁడు అని పిలుచు వాని పిలుపును మేము విని విశ్వసించితిమి. ఓ మాప్రభువా! మా పాపములను క్షమింపుము. మా చెడుగులను మా నుండి తొలఁగింపుము. పుణ్యవంతులతోఁబాటు మాకు మరణము దయచేయుము. 194. ఓ మా ప్రభువా! ప్రవక్తల మూలమున మాకు నీవు వాగ్దానము చేసిన దాని నొసంగుము. తీర్పుదినమందు మమ్ము అవమానపఱచకుము. నిశ్చయముగా నీవు వాగ్దానమునకు వ్యతిరేకముగాఁ జేయవు" అని వేఁడుదురు.

194. రబ్బనా-వఆతినా-మా-వఅత్తనా-అలా-రుసులిక-వ-లాతుఖ్-జినా-యౌమల్-ఖియామతి-ఇన్నక-లాతుఖ్-లిఫుల్ - మీఆద్. 195. ఫస్‌తజాబ - లహుమ్-రబ్బుహుమ్-అన్నీ-లాఉజీఉ-అమల-ఆమిలిమ్-మిన్‌కుమ్-మిన్-జకరిన్-ఔ-ఉన్సా-బఅజు కుమ్-మిమ్-బఅ-జిన్-ఫల్లజీన-హాజరూ-వఉఖ్-రిజూ-మిన్-దియారిహిమ్-వఉఊజూ-ఫీసబీలీ-వఖాతలూ-వఖుతిలూ-ల-ఉకఫ్ఫిరన్న-అన్-హుమ్-సయ్యి-ఆతిహిమ్-వ-ల-ఉద్-ఖిలన్నహుమ్-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్-తిహల్-అన్-హారు-సవాబమ్-మిన్-ఇన్-దిల్లాహి-వల్లాహు-ఇన్‌దహూ-హుస్‌నుస్-సవాబ్. 196. లా-యగుర్-రన్నక-తఖల్లు-బుల్ల జీన-కఫరూ-ఫిల్‌బిలాద్. 197. మతాఉన్-ఖలీలున్-నుమ్మా-మావాహుమ్-జహన్నము-వబీసల్ - మిహాద్. 198. లాకినిల్లజీ-నత్తఖౌ-రబ్బహుమ్-లహుమ్-జన్నాతున్-తజ్రీ-మిన్-తహ్‌తి-హల్-అన్-హారు-ఖాలిదీన-ఫీహా-నుజులమ్-మిన్-ఇన్-దిల్లాహి-వమా-ఇన్‌దల్లాహి-ఖైరుల్-లిల్-అబ్రార్. 199. వఇన్న-మిన్-అహ్‌లిల్-కితాబి-లమన్-యూమిను-బిల్లాహి-మమా-ఉన్‌జిల-ఇలై కుమ్-వమాఉన్‌జీల-ఇలైహిమ్-ఖాషిఈన-లిల్లాహి-లాయష్-తరూన-బిఆయాతిల్లాహి-సమనన్-ఖలీలన్-ఉలాఇక-లహుమ్-అజ్రుహుమ్-ఇన్‌ద-రబ్బిహిమ్-ఇన్నల్లాహ-సరీఉల్-హిసాబ్. 200. యా-అయ్యుహల్లజీన-అమనుస్-బిరూ-వసాబిరూ-వరాబితూ-వత్తఖుల్లాహ-లఅల్లకుమ్-తుఫ్-లిహూన్.


لن تنالوا ٤ ٧٧ ال عمرٰن ٣

رَبَّنَا وَاٰتِنَا مَا وَعَدْتَّنَا عَلٰى رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ الْقِيٰمَةِ ؕ
اِنَّكَ لَا تُخْلِفُ الْمِيْعَادَ ﴿١٩٤﴾ فَاسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ اَنِّيْ لَاۤ اُضِيْعُ
عَمَلَ عَامِلٍ مِّنْكُمْ مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى ۚ بَعْضُكُمْ مِّنْ بَعْضٍ ۚ
فَالَّذِيْنَ هَاجَرُوْا وَاُخْرِجُوْا مِنْ دِيَارِهِمْ وَاُوْذُوْا فِيْ سَبِيْلِيْ
وَقٰتَلُوْا وَقُتِلُوْا لَاُكَفِّرَنَّ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَاُدْخِلَنَّهُمْ
جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ثَوَابًا مِّنْ عِنْدِ اللّٰهِ ؕ وَ
اللّٰهُ عِنْدَهٗ حُسْنُ الثَّوَابِ ﴿١٩٥﴾ لَا يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِيْنَ
كَفَرُوْا فِي الْبِلَادِ ﴿١٩٦﴾ مَتَاعٌ قَلِيْلٌ ۖ ثُمَّ مَاْوٰىهُمْ جَهَنَّمُ ؕ وَ
بِئْسَ الْمِهَادُ ﴿١٩٧﴾ لٰكِنِ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا نُزُلًا مِّنْ عِنْدِ اللّٰهِ ؕ وَمَا
عِنْدَ اللّٰهِ خَيْرٌ لِّلْاَبْرَارِ ﴿١٩٨﴾ وَاِنَّ مِنْ اَهْلِ الْكِتٰبِ لَمَنْ
يُّؤْمِنُ بِاللّٰهِ وَمَاۤ اُنْزِلَ اِلَيْكُمْ وَمَاۤ اُنْزِلَ اِلَيْهِمْ خٰشِعِيْنَ
لِلّٰهِ ۙ لَا يَشْتَرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ؕ اُولٰٓئِكَ لَهُمْ اَجْرُهُمْ
عِنْدَ رَبِّهِمْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ﴿١٩٩﴾ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا
اصْبِرُوْا وَصَابِرُوْا وَرَابِطُوْا ۟ وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿٢٠٠﴾

الثلثين ٢٠ ربع ٤

منزل ١

195. వారి ప్రభువు వారి ప్రార్థన అంగీకరించి "మీలో పురుషుఁడుగాని, స్త్రీగాని చేసిన కర్మలను వృధా పఱుపను. మీరందఱు ఒకరినొకరు చేరినవారు" అని సెలవిచ్చెను. ఎవరు తమదేశమును విడిచి, తమ ఇండ్లనుండి తఱుమఁబడి నా మార్గమందు కష్టములుపొంది, యుద్ధముచేసి వధింపఁబడిరో వారి పాపములను వారి నుండి తొఁగింతును. కాలువలు ప్రవహించు నట్టి స్వర్గవనములలో వారికి నివాస మొసంగుదును. ఈ పుణ్య ఫలితము దేవుని యొద్దనుండి లభించును. దేవుని యొద్దనే మంచి పుణ్యఫలితములున్నవి అని సెలవిచ్చెను. 196. పురములలో అవిశ్వాసుల సంచారములవలన నీవు మోసపోకుము. 197. ఇది కొన్నాళ్ళు లాభమిచ్చినది. పిదప వారికి స్థిరనివాసము నరకము. అది చాల చెడ్డనివాసము. 198. కాని ఎవరు తమప్రభువునకు భయపడుచుండిరో వారి కాలువలు ప్రవహించు స్వర్గవనములున్నవి. అందు వారు దేవునివలన ఆతిథ్యము పొందుచు అందు సదా యుందురు. దేవునియొద్ద నుండునవి పుణ్యవంతులకు చాల శ్రేష్ఠమైనవి. 199. గ్రంథముగలవారిలో కొందఱు, దేవునిని, మీకొసఁగఁబడిన గ్రంథమును, తమకు నొసంగఁబడిన గ్రంథమును విశ్వసించి దేవునికి భయపడువారును గలరు. వారు దేవుని వాక్యములకు బదులుగా కొద్ది వెల పుచ్చుకొనరు. అట్టివారికి వారి ప్రభువునొద్ద ఫలితమున్నది. నిశ్చయముగ దేవుఁడు శీఘ్రముగ లెక్కచూచును. అందెట్టి ఆలస్యము జరుగదు. 200. ఓ విశ్వాసులారా! మీరు ఓర్పుగలిగి యుండుఁడు. సాహసము వహింపుఁడు. సిద్ధముగనుండుఁడు. మీరు జయము పొందుటకై దేవునికి భయపడుచుండుఁడు.